# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 18, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం -17- మే - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 'కమీషన్ సర్కార్'గా మారిపోయింది



2

- 'కొండా సురేఖకు నా అభినందనలు'
- ఇది రహస్యమే కాదు. ఓపెన్ సీక్రెట్
- ఆ ఘటనే ఈ ప్రభుత్వంలో మంత్రుల కమిషన్ల భాగోతాన్ని బహిర్గతం చేసింది.

## 'సురేఖ వ్యాఖ్యల ఎఫెక్ట్.. రేవంత్ కమీషన్ల సంగతేంటి?'

- ఏయే మంత్రి ఎంత కమీషన్లు తీసుకున్నారో దర్యాప్తు చేపట్టాలి



2

- కొండా సురేఖ మంత్రులు కమిషన్లు తీసుకోవడం కామన్ అనడం బాధాకరం
- రాష్ట్రంలో మంత్రులు కమీషన్లు తీసుకుంటున్నారని ఒప్పుకున్నారు
- మంత్రులు తీసుకున్న కమీషన్లు బయట పెట్టాలి

## రికార్డు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే

- సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం
- మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలి



2లో

- జూన్ 21న విశాఖలో ప్రధాని మోదీ పాల్గొనే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం నిర్వహణపై సీఎం



2

## గాజాలో ఇజ్రాయెల్ వైమానిక దాడులు.. 80 మంది దుర్మరణం

గాజాలో ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో 80 మంది పాలస్తీనియన్లు మృతి

ఖాన్ యూనిస్‌లోని నాసర్ ఆసుపత్రిలో 54 మృతదేహాలు నమోదు

దాడులతో గాజా యూరోపియన్ ఆసుపత్రి (క్యాన్సర్ ఆసుపత్రి) సేవలు బంద్



2లో

## త్వరలోనే పుతిన్‌తో ముఖాముఖి భేటీ: ట్రంప్

తుర్కియే వేదికగా ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు

"ఈ చర్చలకు పుతిన్ హాజరుకాకపోవడం నన్నేమీ ఆశ్చర్యపర్చలేదు

## ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలు చూశారు

### అనంతపురం జిల్లాలో రెన్యూ పవర్ భారీ ప్రాజెక్టుకు భూమిపూజ

- రూ.22 వేల కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కాంప్లెక్స్ నిర్మాణం
- మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం
- ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10 వేల మందికి ఉపాధి అవకాశాలు
- ఏపీని క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి






అనంతపురం : ఆంధ్రప్రదేశ్‌ను పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా నిలపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజకవర్గం, బేతపల్లి గ్రామంలో రెన్యూ పవర్ సంస్థ ఏర్పాటు చేయనున్న రూ.22 వేల కోట్ల విలువైన భారీ హైబ్రిడ్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు భూమిపూజ చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతితో పాటు వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "రెన్యూ పవర్ ప్రాజెక్టుకు మనం వేస్తున్న పునాదిరాయి, భారతదేశ క్లీన్ ఎనర్జీ విప్లవానికి పునాదిరాయి వంటిది. రూ.22 వేల కోట్ల పెట్టుబడితో రూపుదిద్దుకోనున్న ఈ ప్రాజెక్టు కేవలం గ్రిడ్‌లకు శక్తినివ్వడమే కాకుండా, నిరుద్యోగ యువత ఆశయాలకు ఊతమిస్తుంది" అని పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కేవలం పరిశ్రమ కాదని, అదొక ఉద్యమమని, భవిష్యత్ తరాలకు ఇదొక వారధి అని ఆయన అభివర్ణించారు. "రెన్యూ పవర్ వారి మిగతా.. 2లో

## ఆపరేషన్ సిందూర్ ట్రైలరే, అసలు సినిమా ముందుంది

### పాక్‌కు రాజ్‌నాథ్ స్ట్రాంగ్ వార్నింగ్!



- ఆపరేషన్ సిందూర్ ట్రైలరేనన్న రాజ్‌నాథ్ సింగ్
- సమయం వచ్చినప్పుడు పూర్తి సినిమా చూపిస్తామని వ్యాఖ్య
- ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తే పాక్‌కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిక
- బ్రహ్మోస్ క్షిపణి దెబ్బకు పాక్ దిగివచ్చిందన్న రక్షణ మంత్రి
- 23 నిమిషాల్లోనే పాక్‌లో ఉగ్ర మూకలను దెబ్బతీశామని వెల్లడి

ఢిల్లీ: ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగిసిపోలేదని, ప్రపంచం ఇప్పటివరకు చూసింది కేవలం ఒక ట్రైలర్ మాత్రమేనని, సరైన సమయం వచ్చినప్పుడు భారత సాయుధ దళాలు పూర్తి సినిమా చూపిస్తాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తున్న తీరుపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గుజరాత్‌లోని భుజ్‌లో ఉన్న భారత వైమానిక దళ స్థావరంలో శుక్రవారం ఎయిర్ వారియర్స్, భద్రతా దళాలను ఉద్దేశించి రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. "ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. అందరూ ఇప్పటిదాకా చూసింది మిగతా.. 2లో

### తిరుమలలో అత్యున్నత స్థాయి భద్రతకు కార్యాచరణ..

## 14 ప్రవేశ ద్వారాలలో నిఘాకు చర్యలు

అన్నమయ్య భవన్‌లో నిన్న తిరుమల భద్రతపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం




ఈ సమావేశానికి పోలీసు శాఖ, టీటీడీ, ఇతర భద్రతా విభాగాల ఉన్నతాధికారులు హాజరు

అనంతపురం రేంజ్ డీఐజీ షెమూషీ భాజ్‌పేయీ అధ్యక్షతన సమావేశం

తిరుపతి: తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో గురువారం తిరుమల భద్రతపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పోలీసు శాఖ, టీటీడీ, ఇతర భద్రతా విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతపురం రేంజ్ డీఐజీ షెమూషీ భాజ్‌పేయీ అధ్యక్షతన మిగతా.. 2లో

### చంద్రబాబు బ్రాండ్‌తోనే

## ఏపీలో పెట్టుబడులు

- కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయన్న మంత్రి
- బేతపల్లిలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్‌కు మంత్రి లోకేశ్ భూమిపూజ
- 2,300 ఎకరాల్లో రూ.22వేల కోట్లతో రెవెన్యూ విద్యుత్ కాంప్లెక్స్ ఏర్పాటు




అమరావతి: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఏపీకి వివిధ సంస్థలు భారీ పెట్టుబడులు పెట్టడానికి సీఎం చంద్రబాబు బ్రాండే దోహదపడిందన్నారు. మిగతా.. 2లో

### ఫ్యూచర్‌సిటీలో విద్యుత్ లైన్లు

## అన్నీ భూగర్భంలోనే

- వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది



హైదరాబాద్: వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. వచ్చే మూడేళ్ల విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. శుక్రవారం విద్యుత్ శాఖపై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. దీనిలో భాగంగా ఈ ఏడాది అత్యధికంగా 17, 162 మెగా వాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని సీఎం రేవంత్ కు అధికారులు వివరించారు. గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. 2025- 26 లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగుతుందని, 2034..35 నాటికి 31,808 మెగావాట్ల కు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు సీఎం రేవంత్ కు అధికారులు వివరించారు. ఈ మేరకు సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 'వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది. వచ్చే మూడేళ్ల విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలి. రైల్వే లైన్లు, మెట్రో , ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్ ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలి. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేషన్ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలి. కొత్త గా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలి. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్‌గా మారబోతోంది. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలి. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలి. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైన దృష్టి సారించాలి. ఫ్యూచర్ సిటీ లో మిగతా.. 2లో



2లో

## 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతం

కశ్మీర్‌లో భద్రతా బలగాల జాయింట్ ఆపరేషన్

కాశ్మీర్ లోయలో భద్రతా బలగాల సంయుక్త చర్యలు

గత 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతం

## నా వ్యాఖ్యలను వక్రీకరించారు

"క్లియరెన్స్ కోసం మంత్రుల వద్దకు కొన్ని ఫైల్స్ వస్తుంటాయి సామాజిక బాధ్యతగా స్కూల్‌ను అభివృద్ధి చేయాలని కోరాం"

తప్పుడు ప్రచారం చేయడం సహేతుకం కాదని చెప్పారు.

ఏ పనికైనా అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారు

వరంగల్: ఓ అభివృద్ధి కార్యక్రమానికి భూమి పూజ సందర్భంగా తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. వరంగల్‌లోని కృష్ణా కాలనీలో బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి అరబిందో ఫార్మా కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద రూ.4.5కోట్లతో భవనం నిర్మించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు.



"క్లియరెన్స్ కోసం మంత్రుల వద్దకు కొన్ని ఫైల్స్ వస్తుంటాయి. మామూలుగా మంత్రులు అలాంటి ఫైల్స్ వచ్చినప్పుడు డబ్బులు తీసుకుని క్లియరెన్స్ ఇస్తుంటారు. మేం మాత్రం మాకు నయా పైసా ఇవ్వాల్సిన అవసరం లేదు.. సామాజిక బాధ్యతగా స్కూల్‌ను అభివృద్ధి చేయాలని కోరాం" అని ఆమె వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది. మిగతా.. 2లో

జనం

శనివారం - 17 - మే - 2025

# ఫ్యూచర్‌సిటీలో విద్యుత్ లైన్లు అన్నీ భూగర్భంలోనే

మొదటి పేజి తరువాయి




విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైన దృష్టి సారించాలి. ఫ్యూచర్ సీటీ లో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలి. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదు.. హై టెన్షన్ లైన్ల ను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలి. సెక్రటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను తీసుకురావాలి. 160 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం కావాల్సిన ప్రణాళికలను సిద్ధం చేయాలి. జీహెచ్ఎంసీ పరిధిలోని పుట్ పాత్ లు, నాలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలి' అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

# నా వ్యాఖ్యలను వక్రీకరించారు

మొదటి పేజి తరువాయి



సామాజిక బాధ్యతగా స్కూల్‌ను అభివృద్ధి చేయాలని కోరాం" అని ఆమె వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది. తన వ్యాఖ్యలు కలకలం సృష్టించడంతో కొండా సురేఖ వివరణ ఇచ్చారు. భారాస ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారన్నారు. ఇలా తప్పుడు ప్రచారం చేయడం సహేతుకం కాదని చెప్పారు. ఏ పనికైనా అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారని అన్నానని తెలిపారు.

# చంద్రబాబు బ్రాండ్‌తోనే ఏపీలో పెట్టుబడులు

మొదటి పేజి తరువాయి



సీఎం చంద్రబాబు బ్రాండే దోహపడిందన్నారు. అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతపల్లిలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్‌కు శు క్రవారం నాడు మంత్రి లోకేశ్ భూమిపూజ చేశారు. 2,300 ఎకరాల్లో రూ.22 వేల కోట్లతో దీన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... రాయలసీమలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్ ఏర్పాటుతో పదివేల మందికి ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటామని లోకేశ్ చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. ఏపీ గడ్డపై ఉత్పత్తి అయ్యే విద్యుత్ రాష్ట్రానికే కాకుండా... దేశ అవసరాలకు కూడా ఉపయోగపడనుందని చెప్పారు. ఇలాంటి ప్రాజెక్టులతో విద్యుత్ ఛార్జీలు తగ్గించే ప్రయత్నం చేస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రోడ్లపై గుంతలను పూడ్చలేకపోయిందని దుయ్యబట్టారు. ఒక్క పెట్టుబడి కూడా తీసుకురాలేకపోయారన్నారు. అలాంటిది, ఇప్పుడు టీసీఎస్, టాటా ఎనర్జీతో పాటు పలు ప్రముఖ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని అన్నారు. త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తామని మంత్రి లోకేశ్ చెప్పారు.

## తిరుమలలో అత్యున్నత స్థాయి భద్రతకు కార్యాచరణ..

# 14 ప్రవేశ ద్వారాలలో నిఘాకు చర్యలు




తిరుపతి: తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో గురువారం తిరుమల భద్రతపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పోలీసు శాఖ, టీటీడీ, ఇతర భద్రతా విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతపురం రేంజ్ డీఐజీ షెమూషీ బాజ్‌పేయి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ.. ఇటీవల పహల్గాం ఉగ్ర దాడి ఘటన నేపథ్యంలో తిరుమల ఆలయంలో భద్రతను మరింత బలోపేతం చేయడమే భద్రతా ఆడిట్ ఉద్దేశం అని పేర్కొన్నారు. అన్ని భద్రతా దళాలు, టీటీడీ విభాగాల సమన్వయంతో పనిచేస్తే, భక్తుల మనోభావాలను కాపాడటమే ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. అంతకు ముందు టీటీడీ ఇన్‌ఛార్జ్ సీవీఎస్‌ఓ, తిరుపతి అర్బన్ ఎస్పీ హర్షవర్ధన్ రాజు 2023 మే నెలలో నిర్వహించిన భద్రతా ఆడిట్ సమీక్షలో చేసిన ప్రతిపాదనలు, అలాగే ఇటీవల ఏర్పడిన పరిస్థితుల ఆధారంగా చేపట్టాల్సిన మార్పులు అనే విషయాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సుదీర్ఘ వివరణ ఇచ్చారు. అలాగే ఏపీఎస్పీ, డీఓజీ, ఎస్పీఎఫ్, హోంగార్డులు, సివిల్ పోలీసు, టీటీడీ భద్రతా సిబ్బంది వంటి అన్ని భద్రతా దళాలు సమన్వయం పరిధి ప్రతి ఒక్క దళానికి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సహా అన్ని యాక్సెస్ కంట్రోల్ బృందాలకు తగిన శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందని పేర్కొన్నారు. తలకోన, మామండూరు, తుంబురు తీర్థం, మంగళం మార్గాలు సహా శేషాచల అటవీ ప్రాంతానికి చెందిన 14 ప్రవేశ ద్వారాలలో భద్రతను మరింత పటిష్టం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రేహౌండ్స్ (కమాండర్) ఎస్పీ డా. గరుడ్ సుమిత్ సునీల్, ఐఎస్‌డబ్ల్యూ ఎస్పీ అరిఫ్ హఫీజ్, తిరుపతి డీఎఫ్ఓ వివేక్ ఆనంద్, వివిధ భద్రతా దళ అధికారులు, టీటీడీ విజిలెన్స్, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు..



రాజన్న సిరిసిల: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో సివిల్ సప్లయ్, వరి ధాన్యం కొనుగోలుపై మంత్రులు, సీఎస్, జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో జరుగుతున్న వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలుకి సంబంధించి రైతులకు ఇబ్బంది కలగకుండా రాష్ట్ర వ్యాప్తంగా సన్న వడ్లు, దొడ్డు వడ్లు కొనుగోలు చేస్తుంది అన్నారు. సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎస్ తో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ జరిగిందని పేర్కొన్నారు. అయితే, అధిక తూకం లేకుండా, ధాన్యం తరలింపుకు రవాణా ఇబ్బందులు రాకుండా.. చర్యలు తీసుకోవడంతో పాటు పేమెంట్ ఆలస్యం కాకుండా వెంట వెంటనే రైతుల ఖాతాల్లో పడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రైతులకు ఏమైనా ఇబ్బంది కలిగితే టోల్ ఫ్రీ నెంబర్ కి ఫిర్యాదు చేయండి అని సూచించారు. కానీ, రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు అని కోరారు. ఈసారి రికార్డు స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది.. పంట ఎండి పోయిందనే అవకాశం లేకుండా విద్యుత్ ఇబ్బందులు లేకుండా, నీటిని వాడుకుంటూ పంటలు కాపాడుకున్నాం అన్నారు. ఎందుకంటే, మాది రైతుల ప్రభుత్వం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.

## మెగా డీఎస్సీ గడువు పొడిగింపుపై

# మంత్రి లోకేశ్ కీలక వ్యాఖ్యలు

అమరావతి: మెగా డీఎస్సీ ద్వారా ఏపీ ప్రభుత్వం 16, 347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనుంది. ఇందుకు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ గురువారంతో ముగిసింది. జూన్ 6 నుంచి పరీక్షలు జరగనున్నాయి. అయితే, ప్రిపరేషన్‌కు 90 రోజుల గడువు ఇవ్వాలని చాలా మంది అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. డీఎస్సీ ప్రకటన చేసినప్పటి నుంచి ఇదే డిమాండ్ వినిపిస్తోంది. తాజాగా ఈ డిమాండ్‌పై ఐటీ, విద్యశాఖల మంత్రి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

"డీఎస్సీ ఆపేందుకు వైసీపీ సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. కొందరు సమయం పెంచాలంటున్నారు. గతేడాది డిసెంబర్‌లోనే మేము సిలబస్ ప్రకటించడం జరిగింది. ఏకంగా ఏడు నెలలు గడువిచ్చాం" అని ఆయన గుర్తు చేశారు. దీంతో మంత్రి లోకేశ్ వ్యాఖ్యలతో మెగా డీఎస్సీ గడువు పెంపునకు అవకాశం లేదని క్లారిటీ ఇచ్చుటినట్లైంది.

ఏపీ మెగా డీఎస్సీ 2025 పూర్తి షెడ్యూల్ ఇలా..

ఆన్‌లైన్ ఫీజుల చెల్లింపులు, దరఖాస్తుల స్వీకరణ తేదీలు: ఏప్రిల్ 20 నుంచి మే 15 వరకు,మాక్ టెస్ట్‌లు: మే 20 నుంచి, హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ తేదీ: మే 30 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, ఏపీ డీఎస్సీ ఆన్‌లైన్ పరీక్షలు: జూన్ 6 నుంచి జులై 6 వరకు, ప్రాథమిక కీ విడుదల: అన్ని పరీక్షలు పూర్తయిన రెండో రోజే ప్రాథమిక కీ విడుదల, అభ్యంతరాల స్వీకరణ: ఆ తర్వాత ఏడు రోజులపాటు అభ్యంతరాల స్వీకరణ, ఫైనల్ కీ: అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన ఏడు రోజుల తర్వాత తుది కీ విడుదల, మెరిట్ జాబితా: ఫైనల్ కీ విడుదల చేసిన 7 రోజుల తర్వాత విడుదల .

## గాజాలో ఇజ్రాయెల్ వైమానిక దాడులు..

# 80 మంది దుర్మరణం

గాజా: గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ మరోసారి విరుచుకుపడింది. గురువారం జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 80 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని, అనేక మంది గాయపడ్డారని పాలస్తీనా వైద్య వర్గాలు వెల్లడించాయి. దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ నగరంలో జరిగిన దాడుల్లో మహిళలు, చిన్నారులతో సహా 54 మంది మరణించినట్లు నాసర్ ఆసుపత్రి ఒక ప్రకటనలో తెలిపింది. ఈ దాడుల కారణంగా గాజాలో క్యాన్సర్ రోగులకు వైద్య సేవలు అందించే ఏకైక ఆసుపత్రి అయిన గాజా యూరోపియన్ హాస్పిటల్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయని అక్కడి ఆరోగ్య అధికారులు తెలిపారు. ఆసుపత్రి మౌలిక వసతులు, ముఖ్యంగా లోపలి రోడ్లు దెబ్బతినడంతో పాటు, అంతర్గత విభాగాలు ధ్వంసమయ్యాయని, ఆసుపత్రికి దారితీసే రహదారులు నాశనమయ్యాయని వారు వివరించారు. గాజా నగరం మరియు ఉత్తర గాజాలోని ఇతర ప్రాంతాలపై జరిగిన దాడుల్లో మరో 26 మంది మరణించినట్లు వైద్య వర్గాలు తెలిపాయి. రాబోయే రోజుల్లో హమాస్‌ను ఓడించే ప్రయత్నాల్లో భాగంగా ఇజ్రాయెల్ సైన్యం పూర్తి శక్తితో గాజాలోకి ప్రవేశిస్తుందని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు మంగళవారం హెచ్చరించిన నేపథ్యంలో ఈ దాడులు జరిగాయి. మార్చి 18న రెండు నెలల కాల్పుల విరమణ ముగిసిన తర్వాత ఇజ్రాయెల్ గాజాలో భారీ సైనిక దాడులను తిరిగి ప్రారంభించింది. అప్పటి నుండి 2,876 మంది పాలస్తీనియన్లు మరణించగా, 7,800 మందికి పైగా గాయపడ్డారు. అక్టోబర్ 7, 2023న యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి మొత్తం పాలస్తీనియన్ల మరణాల సంఖ్య 53,010కి చేరుకుందని గాజా ఆరోగ్య అధికారులు గురువారం తెలిపారు. పౌరులపై ఒత్తిడి తెచ్చేందుకు ఇజ్రాయెల్ "ఆవాసాలను ఖాళీ చేయించి, ప్రదేశాలను కబళించే" విధానాన్ని అనుసరిస్తోందని గాజాలోని పౌర రక్షణ విభాగం ప్రతినిధి మహమూద్ బసల్ ఆరోపించారు. పాఠశాలలు, నిరాశ్రయుల శిబిరాలపై దాడులు జరుగుతాయనే భయంతో వేలాది మంది రాత్రుళ్లు వీధుల్లో గడిపారని, బాధితుల వద్దకు సహాయక బృందాలు చేరుకోకుండా ఇజ్రాయెల్ దళాలు అడ్డుకుంటున్నాయని, పౌర రక్షణ మౌలిక సదుపాయాలను క్రమపద్ధతిలో నాశనం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మార్చి 2 నుండి గాజాకు ఎలాంటి మానవతా సహాయం అందలేదని, గాజాలో అర మిలియన్ ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నాయి.

# 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతం

ఢిల్లీ: కశ్మీర్ లోయలో భద్రతా బలగాలు ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపాయి. గత 48 గంటల్లో చేపట్టిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో ఆరుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు సైన్యం, జమ్మూ కశ్మీర్ పోలీసులు, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారులు శుక్రవారం శ్రీనగర్‌లో జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో కశ్మీర్ ఐజీపీ వీకే బిర్ది కుమార్, విక్టర్ ఫోర్స్ జీఓసీ మేజర్ జనరల్ ధనంజయ జోషి, సీఆర్పీఎఫ్ ఐజీ మితేష్ జైన్ పాల్గొన్నారు. ఐజీపీ వీకే బిర్ది కుమార్ మాట్లాడుతూ, "కాశ్మీర్ లోయలో పెరిగిన ఉగ్రవాద కార్యకలాపాల నేపథ్యంలో అన్ని భద్రతా దళాలు తమ వ్యూహాలను సమీక్షించుకున్నాయి. ఈ సమీక్ష అనంతరం ఆపరేషన్లపై మరింత దృష్టి సారించాం. ఈ సమన్వయం, పెరిగిన ఏకాగ్రతతో గత 48 గంటల్లో రెండు విజయవంతమైన ఆపరేషన్లు నిర్వహించాం. షోపియాన్‌లోని కెలార్, ట్రాల్ ప్రాంతాల్లో జరిగిన ఈ ఆపరేషన్లలో మొత్తం ఆరుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. కాశ్మీర్ లోయలో ఉగ్రవాద పర్యావరణ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడానికి మేము కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు. విక్టర్ ఫోర్స్ జీఓసీ మేజర్ జనరల్ ధనంజయ జోషి కెలార్, ట్రాల్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ల గురించి వివరిస్తూ, ఈ రెండు ఆపరేషన్ల సమయంలో భద్రతా దళాలు ఎదుర్కొన్న సవాళ్లను ప్రస్తావించారు. "మే 12న కెలార్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో ఉగ్రవాద బృందం సంచరిస్తున్నట్లు మాకు సమాచారం అందింది. మే 13 ఉదయం, కొంత కదలికను గుర్తించిన మా బృందాలు ఉగ్రవాదులను హెచ్చరించగా, వారు కాల్పులతో ప్రతిస్పందించారు. మా దళాలు వారిని మట్టుబెట్టాయి" అని ఆయన వివరించారు. "ట్రాల్ ప్రాంతంలోని ఒక గ్రామంలో రెండో ఆపరేషన్ జరిగింది. మేము గ్రామాన్ని చుట్టుముడుతుండగా, ఉగ్రవాదులు వేర్వేరు ఇళ్లలో స్థానాలు ఏర్పరచుకుని మాపై కాల్పులు జరిపారు. ఈ సమయంలో, గ్రామస్తులైన పౌరులను రక్షించడం మాకు పెద్ద సవాలుగా మారింది. ఆ తర్వాత ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చాం. హతమైన ఆరుగురు ఉగ్రవాదుల్లో షాహిద్ కుట్టే అనే వ్యక్తి ఒక జర్మన్ పర్యాటకుడిపై దాడితో సహా రెండు పెద్ద దాడుల్లో పాల్గొన్నాడు. నిధుల సమీకరణ కార్యకలాపాల్లో కూడా అతడి ప్రమేయం ఉంది" అని మేజర్ జనరల్ ధనంజయ జోషి తెలిపారు.

# త్వరలోనే పుతిన్‌తో ముఖాముఖి భేటీ: ట్రంప్

అబుదాబీ: రష్యా - ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తుర్కియే వేదికగా ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు మొదలయ్యాయి. అయితే, వీటికి పుతిన్ గైర్హాజరయ్యారు. దీనిపై తాజాగా ట్రంప్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే తాను పుతిన్ తో ముఖాముఖి భేటీ కానున్నట్లు తెలిపారు. పశ్చిమాసియా పర్యటన ముగించుకుని ట్రంప్ అమెరికా తిరుగుపయనమయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడిన ఆయన.. రష్యా-ఉక్రెయిన్ శాంతి చర్చల అంశాన్ని ప్రస్తావించారు. "ఈ చర్చలకు పుతిన్ హాజరుకాకపోవడం నన్నేమీ ఆశ్చర్యపర్చలేదు. ఎందుకంటే నేను లేకుండా ఆయన అక్కడకు వెళ్లరు. బహుశా మేమిద్దరం కలుసుకునే సమయం వచ్చినట్లు ఉంది. వీలైనంత త్వరలోనే పుతిన్‌తో నేను ముఖాముఖిగా సమావేశమవుతా" అని ట్రంప్ వెల్లడించారు. తన కుమార్తె టిఫనీ బిడ్డకు జన్మనిచ్చిందని, అందుకే తాను వెంటనే అమెరికా వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. 30 రోజుల తాత్కాలిక కాల్పుల విరమణ పాటించాలంటూ అమెరికా చేసిన ప్రతిపాదనకు ఉక్రెయిన్ అంగీకరించిన విషయం తెలిసిందే. అయితే రష్యా మాత్రం ఎలాంటి నిర్ణయమూ చెప్పలేదు. ఈ క్రమంలోనే తుర్కియే వేదికగా ఇరు దేశాలు శాంతి చర్చలు ప్రారంభించాయి. మూడేళ్ల యుద్ధంలో ఇరు దేశాల మధ్య నేరుగా చర్చలు జరగడం ఇదే తొలిసారి. దీనికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తన బృందంతో హాజరయ్యారు. కానీ, పుతిన్ మాత్రం తన స్థానంలో కేవలం ప్రతినిధుల బృందాన్ని పంపించారు. దీనిపై జెలెన్‌స్కీ మాట్లాడుతూ.. యుద్ధాన్ని ముగించడం రష్యాకు ఇష్టం లేదని ఆరోపించారు.

# 'సురేఖ వ్యాఖ్యల ఎఫెక్ట్.. రేవంత్ కమీషన్ల సంగతేంటి?'

హైదరాబాద్: తెలంగాణలో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. మంత్రులు కమీషన్లు తీసుకోకుండా సంతకాలు చేయరు అని మాట్లాడటం ఆసక్తికరంగా మారింది. దీంతో, ఆమె వ్యాఖ్యలపై తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ.. ఏయే మంత్రి ఎంత కమీషన్లు తీసుకున్నారో దర్యాప్తు చేపట్టాలని రేవంత్ సర్కార్‌ను డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. కొండా సురేఖ మంత్రులు కమిషన్లు తీసుకోవడం కామన్ అనడం బాధాకరం. అంటే రాష్ట్రంలో మంత్రులు కమీషన్లు తీసుకుంటున్నారని ఒప్పుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డిని ఇదే డిమాండ్ చేస్తున్నాం. ఏయే శాఖ మంత్రి ఎంత తీసుకున్నారో దర్యాప్తునకు ఆదేశించాలి. మంత్రులు తీసుకున్న కమీషన్లు బయట పెట్టాలి అని వ్యాఖ్యలు చేశారు.

రాజకీయాలకు అతీతంగా తిరంగా యాత్ర..

ఇదే సమయంలో తిరంగా యాత్రపై మాట్లాడుతూ.. పహల్గాం ఘటనలో 26 మందిని ఉగ్రమూకలు హతమార్చారు. మానవత్వం లేకుండా పిల్లల ముందు తండ్రిని, భార్య ముందు భర్తను పేర్లు అడిగి హతమార్చారు. మానవ సమాజానికే సవాల్ గా మారిన ఈ ఘటనను కేంద్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. పాకిస్తాన్‌లో 9 ఉగ్రవాద స్థావరాలను పేల్చివేశాం. ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేయడం జరిగింది. ఉగ్రవాద చర్యలతో మనదేశం బలవుతూనే ఉంది. జమ్ముకశ్మీర్‌లోనే 46 వేల మందిని ఉగ్రమూకలు బలితీసుకున్నాయి. మన సైనికులు నూతన చరిత్రను ప్రారంభించారు. గతంలో ఉగ్రమూకలు దాడి చేసినప్పుడు.. మరణించినవారి ఫోటో దగ్గర గులాబీ పువ్వు పెట్టడం వరకే పరిమితం అయ్యే వాళ్ళం. 2009లో 40 మందిని ఊచకోత కోశారు. భారత్‌పై దాడి చేస్తే ప్రతీకారం ఎలా ఉంటుందో చూపించాం. ఉగ్రవాదుల శిక్షణ కార్యక్రమాలు, ఉగ్రవాదుల నివాసాలను ధ్వంసం చేశాం. కరడుకట్టిన ఉగ్రవాదులను అంతం చేశాం. పాకిస్తాన్ పిల్ల చేష్టలతో దాడికి ఒడిగట్టింది.. భారత సైన్యం తిప్పికొట్టింది. ఆపరేషన్ సిందూర్ ఆగలేదు.. ఇంకా కొనసాగుతోంది. రక్షణ రంగంలో ప్రతి సైనికుడు రాణించారు. ఎస్-400, బ్రహ్మాస్త్రం పనితీరు దేశ ప్రజలు గమనించారు. భారత ఆర్మీకి అన్ని రకాలుగా సమకూర్చడం జరిగింది. ఆర్మీకి అవసరమైన వాటిలో 35 శాతం మనమే సమకూర్చుకున్నాం. మిథానీ, DRDAలో వసతులు మెరుగు పరుస్తున్నాం. ఆర్డినెన్సు ఫ్యాక్టరీలను మరింత సంసిద్ధం చేసుకున్నాం. పాకిస్తాన్‌ను ప్రపంచం ముందు దోషిగా నిలబెడతాం. భారత సైనికులు అనుసరించిన స్ట్రాటజీని ప్రపంచం మొత్తం చూసింది. రాజకీయాలకు అతీతంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాం. అన్ని రాజకీయ పార్టీలను, ఎమ్మెల్యేలను, ఎంపీలను ఆహ్వానిస్తున్నాం' అని చెప్పుకొచ్చారు.

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం

# 'కమీషన్ సర్కార్'గా మారిపోయింది

హైదరాబాద్: మంత్రి కొండా సురేఖకు మాజీ మంత్రి కేటీఆర్ అభినందనలు తెలిపారు. మంత్రులు కమిషన్లు తీసుకోకుండా ఏ పనిచేయరంటూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో 'కనీసం ఇప్పటికైనా కొన్ని నిజాలు బయట పెట్టినందుకు మంత్రి కొండా సురేఖకు నా హృదయపూర్వక అభినందనలు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 'కమీషన్ సర్కార్'గా మారిపోయింది. ఇది రహస్యమే కాదు. ఓపెన్ సీక్రెట్. అంతేకాదు, ఈ ప్రభుత్వంలో ఫైల్స్‌పై సంతకం చేసేందుకు మంత్రులు, వారి సహచర మంత్రులు 30శాతం కమిషన్ తీసుకుంటున్నారు. ఇదే కమిషన్ల వ్యవహారంలో సచివాలయంలో పలువురు కాంట్రాక్టర్లు ధర్నా చేసిన విషయం గుర్తుందా? అని ప్రశ్నించారు. ఆ ఘటనే ఈ ప్రభుత్వంలో మంత్రుల కమిషన్ల భాగోతాన్ని బహిర్గతం చేసింది. ఈ సందర్భంగా కొండా సురేఖని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. కమిషన్లు తీసుకుంటున్న మంత్రుల వివరాల్ని బయటపెట్టాలి. ప్రజల ముందు బహిర్ఘతం చేయాలని అన్నారు. ఇదే అంశంపై రాహుల్ గాంధీ,రేవంత్‌రెడ్డిలు వారి సొంత కేబినెట్ మంత్రి చేసిన ఆరోపణలపై మీరు దర్యాప్తుకు ఆదేశించగలరా?'అని కేటీఆర్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## రికార్డు సృష్టించేలా విశాఖలో

# అంతర్జాతీయ యోగా డే

అమరావతి: రికార్డు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలన్నారు. జూన్ 21న విశాఖలో ప్రధాని మోదీ పాల్గొనే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నెల రోజుల పాటు యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. విశాఖలో లక్షల మందితో కలిసి ప్రధాని మోదీ యోగాసనాలు వేస్తారని, ఆర్‌కే బీచ్ నుంచి సముద్రతీరం పొడవునా లక్షల మందితో యోగా డే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలని సీఎం అన్నారు.

# ఆపరేషన్ సిందూర్ ట్రైలరే,అసలు సినిమా ముందుంది

మొదటి పేజి తరువాయి



అందరూ ఇప్పటిదాకా చూసింది ఒక ట్రైలర్ మాత్రమే. సరైన సమయం వచ్చినప్పుడు భారత సాయుధ దళాలు పూర్తి చిత్రాన్ని ప్రదర్శిస్తాయి" అని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌తో కలిసి వైమానిక స్థావరాన్ని సందర్శించిన రక్షణ మంత్రి, ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా నిర్వహించినందుకు దళాలను అభినందించారు. తమ గడ్డపై ఉగ్రవాద ఫ్యాక్టరీలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌పై రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రహ్మోస్ క్షిపణి శక్తిని పాకిస్థాన్ గుర్తించక తప్పలేదని అన్నారు. "పదేపదే నేరాలు చేసేవారిని ఎలాగైతే నిఘాలో ఉంచుతారో, అలాగే పాకిస్థాన్‌ను కూడా మేము ప్రొబేషన్‌లో ఉంచాం. కాల్పుల విరమణ అంటే చర్యలు పూర్తిగా ఆగిపోయినట్టు కాదు. ఒకవేళ పాకిస్థాన్ తన పద్ధతులు మార్చుకోకుండా మళ్లీ దుస్సాహసాలకు పాల్పడితే, మన దళాలు గట్టి గుణపాఠం చెబుతాయి... మళ్లీ చెబుతున్నా!" అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. "మన దేశంలో 'పగటిపూట చుక్కలు చూపించడం' అనే ఒక సామెత ఉంది. మేడ్ ఇన్ ఇండియా బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు 'రాత్రి చీకటిలో పగటి వెలుగు' చూపించింది" అంటూ రాజ్‌నాథ్ సింగ్ గర్జించగా, దళాలు హర్షధ్వానాలతో మద్దతు తెలిపాయి. "పాకిస్థాన్‌లో పెంచి పోషిస్తున్న ఉగ్రవాదాన్ని అణచివేయడానికి భారత వైమానిక దళానికి కేవలం 23 నిమిషాలు సరిపోయాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో మీరు చేసిన పని మా అందరికీ గర్వకారణం" అని ఆయన సైనికులను ఉద్దేశించి అన్నారు. దేశాన్ని భయభ్రాంతులకు గురిచేసే వారిని క్షమించే ధోరణికి బదులు, కఠినంగా శిక్షించే చర్యలకు ప్రాధాన్యతనిచ్చే భారతదేశ నూతన భద్రతా సిద్ధాంతాన్ని పునరుద్ఘాటిస్తూ, ప్రపంచంలో ఎక్కడైనా ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించి, దానికి బాధ్యులైన వారిని శిక్షిస్తామని ఆయన ప్రతినబూనారు. "ఆపరేషన్ 'సిందూర్' అంటే, అది కేవలం అలంకరణకు చిహ్నం కాదని, మీ పరాక్రమానికి, దృఢ సంకల్పానికి నిదర్శనమని మీరు ప్రపంచానికి చాటిచెప్పారు" అని సైనికులతో అన్నారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కార్యక్రమంలో భాగంగా పాకిస్థాన్‌కు నిధులు సమకూర్చడాన్ని కూడా రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. "అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి అందుకున్న నిధులలో ఎక్కువ భాగాన్ని పాకిస్థాన్ తన దేశంలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాల కోసమే ఖర్చు చేస్తుంది" అని ఆయన ఆరోపించారు. బెయిలౌట్ ప్యాకేజీపైనే ఎక్కువగా ఆధారపడుతున్న పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ ఇటీవల 1.023 బిలియన్ డాలర్ల రెండో విడత నిధులను విడుదల చేసిన విషయం గమనార్హం.

# ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలు చూశారు

మొదటి పేజి తరువాయి

"రెన్యూ పవర్ వారి పునరుత్పాదక ఇంధన సముదాయ ప్రారంభోత్సవం... సాహసోపేతమైన నిర్ణయానికి, స్థిరమైన ప్రగతికి చిహ్నం. ఈ చారిత్రాత్మక క్షణంలో భాగం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. రూ.22వేల కోట్ల పెట్టుబడితో చేపట్టే ఈ ప్రాజెక్ట్ రేపటి వెలుగుకు దారి చూపుతుంది. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కేవలం పరిశ్రమ మాత్రమే కాదు... ఇది ఒక ఉద్యమం. ఈ రోజు మన కలలకు, భవిష్యత్ తరాలకు వారధి లాంటిది. భూమిపై సూర్యకాంతి, స్వచ్ఛమైన, అమూల్యమైన గాలి లభిస్తున్నపుడు భావితరం కోసం మరోగ్రహం కోసం ఎందుకు ఆలోచించాలి? శిలాజ ఇంధనాల నుండి భవిష్యత్ ఇంధనాల వినియోగం కోసం మేం ముందడుగు వేస్తున్నాం. భావితరాల కోసం ఒక ఉన్నత లక్ష్యంతో పని చేస్తున్నాం" అని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత వల్లే ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ రంగంలో ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తోందని లోకేశ్ కొనియాడారు. "ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలను చూశారు. చంద్రబాబు గారి మార్గదర్శకత్వంలో రూపొందించిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ భారతదేశ హరిత విప్లవానికి బ్లూప్రింట్‌గా మారింది" అని ప్రశంసించారు. కేవలం 8 నెలల వ్యవధిలోనే టాటా పవర్, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్, వేదాంత సెరెంటికా, సెయిల్ ఇండస్ట్రీస్, బ్రూక్‌ఫీల్డ్ వంటి క్లీన్ ఎనర్జీ దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించగలిగామని గుర్తుచేశారు.

ప్రాజెక్టు వివరాలు - ఉపాధి అవకాశాలు

అనంతపురంలో రెన్యూ సంస్థ నెలకొల్పనున్న ఈ పునరుత్పాదక




ఇంధన కాంప్లెక్స్‌ను రెండు దశల్లో నిర్మించనున్నారు. తొలిదశలో రూ.7 వేల కోట్ల పెట్టుబడితో 587 మెగావాట్ల సౌర, 250 మెగావాట్ల పవన, 415 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజి యూనిట్లను ఏర్పాటు చేస్తారు. మొత్తం మీద రూ.22 వేల కోట్ల పెట్టుబడితో 1800 మెగావాట్ల సౌర, 1 గిగావాట్ పవన, 2000 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజి యూనిట్లను వివిధ దశల్లో నెలకొల్పుతారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా.

తిరిగి వస్తున్న పరిశ్రమలు - ప్రభుత్వ లక్ష్యాలు

ఐదేళ్ల విరామం తర్వాత రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగం పునరుజ్జీవనం పొందుతోందని మంత్రి లోకేష్ అన్నారు. "గత ప్రభుత్వ హయాంలో పారిపోయిన కంపెనీలన్నీ మళ్లీ ప్రజాప్రభుత్వంలో తిరిగి వస్తున్నాయి. చంద్రబాబు బ్రాండ్ వల్లే రెన్యూ వంటి సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి," అని పేర్కొన్నారు. 2029 నాటికి 72 గిగావాట్ల పునరుత్పాదక శక్తిని సాధించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర యువతకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని తెలిపారు. వచ్చే నెలలోనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలనే లక్ష్యంతోనే ఇటువంటి సంస్థలను ప్రోత్సహిస్తున్నామని, ఇక్కడ తయారయ్యే విద్యుత్ రాష్ట్రంతో పాటు దేశ అవసరాలకు ఉపయోగపడుతుందని వివరించారు. రెన్యూ సంస్థ ఛైర్మన్ సుమంత్ సిన్హా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకువెళుతోందని, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు ఉన్నాయని కొనియాడారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి, సీఎం చంద్రబాబు విజన్ తోడైందని, ఏపీలో ఏర్పాటు చేస్తున్న ఈ కాంప్లెక్స్ దేశంలోనే అతిపెద్దదని పేర్కొన్నారు. స్థానిక రైతులు సహకరించాలని ఆయన కోరారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు రాకతో స్థానిక రైతులకు ఎకరాకు రూ.35 వేల వరకు కౌలు లభిస్తుందని, వారి పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉపాధి కూలీలకు 8 వారాల పెండింగ్ బకాయిలు చెల్లించాలి
## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాఉపాధ్య క్షులు అజయ్



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు 8 వారాలుగా కూలీ డబ్బులు ఇవ్వకపోవడం దారుణమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ అన్నారు. శుక్రవారం అమరచింత మండలం ధర్మపూర్ గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి. సమస్య లతో కూడిన కరపత్రాలు పంపిణి చేస్తూ కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు 8 వారాలైనా కూలీ డబ్బులు రాకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి కూలీ డబ్బులు రాక కార్మికులు ఆవేదన చెందుతున్నారనీ ఆరోపించారు. అనేక పోరాటాల వల్ల వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పనిని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే పాత బకాయిలు విడుదల చేయాలని పని ప్రదేశాలలో వాటర్ టెంట్ మెడికల్ కిట్టు ఓఆర్ఎస్ పాకెట్లు కూలీలకు సమ్మర్ ఆలవెన్స్ ఇవ్వాలని పనిచేసిన కూలిలకు 100, 150 రూపాయలు మాత్రమే పడుతున్నాయని వెంటనే 8 వారాల కూలీ డబ్బులు విడుదల చేయాలని లేనియెడల కూలీలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారుపని ప్రదేశం లో రోజు కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ లు అందిచడం లేదని ఆరోపించారు. అదేవిదంగా ప్రతి వారం చేసిన పనులకు పే స్లిప్పులు ఎందుకు ఇవ్వడం లేదని ఎంపీడీవో, ఏపీవో లను ప్రశ్నించారు. కొలతల పేరుతొ తక్కువ కూలి లు ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని. ప్రస్తుతం వున్న జాబ్ కార్డుల్లో కొత్త పేర్లు నమోదు చేయాలనీ డీమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సంఘం మండలఅధ్యక్షులు కె .శంకర్. కూలీలు ఆశిరెడ్డి చెన్నప్ప మాధవి సత్యమ్మ పార్వతమ్మ. రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ విజృంభిస్తున్న కొవిడ్



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, మే 16: ( జనం రిపోర్టర్ ) : హాంకాంగ్, సింగపూర్లో మళ్లీ కొవిడ్ విజృంభిస్తోంది. కొవిడ్తో పాటు అడినోవైరస్, రైనో వైరస్ వ్యాప్తి చెందుతున్నట్లు వైద్యులు వెల్లడిస్తున్నారు. హాంకాంగ్ 13, 17 నెలల చిన్నారులకు వైరస్ సోకినట్లు గుర్తించారు. ఈనెల 3న తొలి కేసు నిర్ధారణ కాగా, వారంలోనే వేలల్లో కేసులు నమోదవుతున్నాయి. సింగపూర్లో వారంలో 14,200కు కేసులు పెరిగాయి. సింగపూర్, హాంకాంగ్లో మళ్లీ మాస్క్ తప్పనిసరి చేశారు.ఆడపిల్ల పుట్టిందని పసికందు గొంతు కోసి హత్య చేసిన తండ్రి

## ఆడపిల్ల పుట్టిందని
## పసికందు గొంతు కోసి హత్య చేసిన తండ్రి



హైదరాబాద్, ( జనం రిపోర్టర్ ) : హైదరాబాద్ గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నేపాల్ నుండి వచ్చి ఒక అపార్టుమెంటులో వాచ్ మెన్గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్న జగత్ విశ్వకర్మ, గౌరీ అనే దంపతులు వీరికి ఒక కొడుకు, కూతురు ఉండగా, అనారోగ్యంతో కొడుకు మృతి14 రోజుల క్రితం గౌరీకి ఆడపిల్ల జన్మించగా, ఆడపిల్ల పుట్టిందనే కోపంతో తల్లి పొత్తిళ్ళలో నిద్రిస్తున్న పసికందును బయటకు తీసుకువెళ్లి కత్తితో గొంతుకోసి మృతదేహాన్ని గోనె సంచిలో చుట్టి పెట్టిన తండ్రి ఒక గంట తరువాత నిద్ర లేచిన గౌరి పాప ఎక్కడని నిలదీయగా, చంపేసి గోనె సంచిలో పెట్టానని చెప్పిన జగత్ దీంతో గౌరీ సమీపంలో ఉన్న పరిచయస్తులకు సమాచారం ఇచ్చేందుకు బయటకు వెళ్లిన సమయంలో, ౄతదేహాన్ని చెత్తకుప్పలో పడేసిన తండ్రి గౌరీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, జగత్ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

# తెలంగాణ రైతులకు అలర్ట్..
# ఈనెల 23వ తర్వాత రైతు భరోసా..!!




సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, మే 16: ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ రాష్ట్ర రైతన్నలకు అలర్ట్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పై కీలక అప్డేట్ వచ్చింది. ఈనెల 23 తర్వాత రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు వేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.గతంలో చాలావరకు రైతు భరోసా డబ్బుల పెండింగ్ ఉన్న సంగతి తెలిసిందే. అయితే పెండింగ్ లో ఉన్న రైతు భరోసా సహాయాన్ని ఈనెల 23 తర్వాత జమ చేసేందుకు రంగం సిద్ధం చేసింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. ఇప్పటివరకు మూడున్నర ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు పెట్టుబడి సహాయాన్ని అందించింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఇక ఈ నెల 23వ తేదీ తర్వాత నాలుగు ఎకరాలు, ఆపైన ఉన్నవారికి కూడా నగదు జమ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఇక ఈ రైతుబంధు కింద రెండు విడతల్లో 6000 రూపాయల చొప్పున 12000 ఇస్తున్నారు.

## బాలానగర్ నూతన ఏసీపీ ని కలిసిన
## హెచ్.ఏ.ల్ ఐ.యన్.టి.యు.సి యూనియన్ నాయకులు



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, మే 16: ( జనం రిపోర్టర్ ) : బాలానగర్ నూతన ఏసీపీ గా భాద్యతలు చేపట్టిన నరేష్ రెడ్డి గారిని ఏసీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్నాగరాజు ఆధ్వర్యంలో వారికి శాలువాతో సత్కరించి పూల బోకె తో శుభాకాంక్షలు తెలియజేసారు.ఏసీపీ గారు మాట్లాడుతూ శాంతి భద్రతల విషయం లో ముక్కుసూటి గా పనిచేస్తానని అందరు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఏ.ల్ ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు మహమ్మద్ సిబ్గాతుల్లాహ్, హెచ్ఎడభ్యు జాయింట్ సెక్రెటరీస్ డి.వెంకటపతి,నాగార్జున,ఆర్గనైసింగ్ సెక్రటరీ అబ్దుస్ షకూర్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## వినూత్న ఆలోచనలతో వ్యాపార రంగంలో రానించవచ్చు..!!
## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి.!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ మున్సిపల్ లోని గాంధీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రోజీ మెలోడీ డబ్బింగ్ స్టూడియో ను ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా స్టూడియో నిర్వాహకురాలు



రోజీ సరళ అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వేణుగోపాల్ రెడ్డి, సురేష్ హీరేకర్, మురళి, మాజీ జడ్పీటీసీ ముత్తార్ షరీఫ్, టీపీసీసీ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ కాపు మధుకర్, యువనాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, రహీం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పైన విమర్శలు చేసిన బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద పై కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు విలేకర్ల సమావేశ కార్యక్రమంలో తీవ్రస్థాయిలో మండిపడ్డ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ రాష్ట్రంలో గత ముఖ్యమంత్రి ఫామ్ హౌస్ లో పడుకుంటున్నట్లు తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పడుకోవడం లేదని ఎద్దేవా చేశారు. రోజులో 18 గంటల పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ మెప్పు పొందడానికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎవరు ఊరుకోరని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద ని హెచ్చరించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి 10 సంవత్సరాల కాల వ్యవధిలో తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర కోట్ల రూపాయల అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కేసిఆర్ కు దక్కిందని ఈ విషయం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద కు కూడా తెలుసని వ్యాఖ్యానించారు.తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పలు ఆదేశాలు ఇచ్చిన సందర్భంగా వాటిని గుర్తు చేస్తూ వివేకానంద మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని వారు అన్నారు.న్యాయస్థానం అంటే తమకు గౌరవం ఉందని వారు ఇచ్చిన ఆదేశాలను తప్పక పాటిస్తామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇదే అత్యున్నత న్యాయస్థానం కాళేశ్వరం సంబంధించి భూములు విషయం తో పాటు ధర్నా చౌక్ ఎత్తివేయడంలో అలానే మరిన్ని విషయాల్లో కూడా వారి ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిందని వాటి మర్చిపోతే ఎలా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సంబంధించి కొందరు కావాలని కోర్టు మెట్లు ఎక్కి అభివృద్ధిని అడ్డుకునే దిశగా కృషి చేస్తున్నారని, ప్రజలందరూ వాటిని గమనిస్తున్నారని త్వరలోనే వారందరికీ కూడా తగిన బుద్ధి చెప్పే రోజు వస్తున్నది ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ఒక ఎమ్మెల్యేగా చదువుకున్న వ్యక్తిగా ఇలాంటి అసత్యపు ప్రచారాలు మానుకొని అభివృద్ధి పైన దృష్టి పెట్టాలని ఆయనకు హితోపలికారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి మరియు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ..






పొన్నూరు మే 16. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం 23వ వార్డు అంబేద్కర్ కాలనీ ప్రాథమిక వైద్యశాల వద్ద శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ ప్రదర్శన జరిగింది. ఈ ర్యాలీలో డెంగ్యూ లక్షణాలు డెంగ్యూ వ్యాధి వల్ల కలిగే అనర్థాలు దోమల నివారణ అవగాహన కల్పించారు. డెంగ్యూ వ్యాధిని సమూలంగా నిరోధిద్దాం అని ప్రతిజ్ఞ చేశారు. ప్రాథమిక వైద్యశాల డాక్టర్ హరిణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను తప్పక పాటించి దోమల నివారణకు దోహదపడాలని సూచించారు. దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. దోమలు కాటుకు దోమతెరలు తప్పనిసరిగా వాడాలని ఆరోగ్య సూత్రాలు తప్పక పాటించాలని సూచించారు. ఎవరికైనా జ్వరం వచ్చిన ఎడల ఆరోగ్య సిబ్బందిని సంప్రదించి డెంగ్యూ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పొన్నూరు మలేరియా ఇన్చార్జి కే హరిబాబు, ప్రాథమిక వైద్యశాల సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ద్వారా సేవా కార్యక్రమాలు ప్రతి నెలా ఒక కుటుంబానికి ఆశ రామకోటయ్య గారి చేతులిదే ఆశీర్వాదం



మే 16 పొదిలి ( జనం రిపోర్టర్ ) : సామాజిక సేవ అనేది శక్తి కలిగినవారు మాత్రమే చేయగలరు అనిపించే ఈ యుగంలో, తన చిన్న ఆదాయాన్ని పక్కకు పెట్టి, సేవ పట్ల అపారమైన ప్రేమను చూపిస్తూ ముందుకు సాగుతున్న వ్యక్తి అద్దంకికి చెందిన ధామ రామకోటయ్య గారు. ఇతడు వృత్తిరీత్యా ఒక ఎలక్ట్రిషన్. తన వృత్తిలో ఆదాయం తక్కువగా ఉన్నా, పెద్ద మనసుతో ప్రతి నెలా ఒక నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించడం ఆయనకు జీవన ధర్మంగా మారింది.ఈ సేవా కార్యక్రమాలను గుర్తించి, నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి వారు ఆయనను ప్రోత్సహిస్తూ, ప్రతి నెల ఆయన అందించే సరుకులను నిస్వార్థంగా అర్హులైన వారికి చేరుస్తున్నారు. ప్రతి నెల తరహాలోనే, ఈ నెల కూడా ఆయన అందించిన గర్జియాల సరుకులు, ఒంగోలు హిల్ టవర్స్ ప్రాంతంలో నివసించే తెల్ల శారద గారికి అందజేశారు. శారద గారు 90 శాతం దివ్యాంగురాలు. ఆమె జీవితం ఎంతో కష్టాల్లో నడుస్తోంది. ఆధారాలు లేక, ఉపాధి లేక, ఒక్కటి రెండు పాకెట్స్ కూరగాయలకే ఆశపడే ఆమెకు, ఒక నెల సరుకులు ఒక వరంగా మారాయి.ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఫౌండర్ నరసింహారావు, రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు, శ్రీను, బ్రహ్మారెడ్డి, గౌస్య, రంగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. వారు ఈ సహకారాన్ని స్వయంగా శారద గారిని కలిసీ అందజేశారు. ఆ సందర్భంలో శారద గారి కళ్లలో తానెంతో కాలంగా ఎదురుచూస్తున్న ఆశ నింపిన కృతజ్ఞతాభావం కనిపించింది.ఈ సేవా మార్గంలో ధామ రామకోటయ్య గారు చూపిన ఉదాత్తతా మనందరికీ ఒక బలమైన సందేశం : "సేవకు సంపద అవసరం కాదు, సంకల్పం చాలును."

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రధానం.



కొల్లూరు మే 16. జనం రిపోర్టర్:చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రతాప్ కుమార్ రావుల అనే అధ్యాపకుడికి సీఎస్ఈ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్డీ పట్టా అందించిందని వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "డిటెక్షన్ అండ్ ప్రివెన్షన్ ఆఫ్ వార్మ్హెూల్ అటాక్స్ ఇన్ ఏ వెహికులర్ అడహక్ నెట్వర్క్" అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అడ్వాన్స్డ్ సీఎస్ఈ డిపార్ట్మెంట్కు చెందిన మాజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉప్పలపాటి శ్రీలక్ష్మి గైడ్గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా 4 స్కోపస్ పేపర్లు పబ్లిష్ చేశారని వెల్లడించారు. పీహెచ్డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రతాప్ కుమార్ రావులను వర్సిటీ వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# వికారాబాద్ జిల్లాలో బీసీలు జనాభాలో మిన్న అధికారంలో, అవకాశాలలో సున్నా..!!

ముకుంద నాగేశ్వర్, వికారాబాద్ జిల్లా టిజేఏసీ-చైర్మన్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ జిల్లాలో బీసీలు ఇప్పటికైనా సోయిలోకి రండి లేకపోతే భవిష్యత్ తరాలు అంతరించి పోవడమే కాక క్షమించవు.మాటల్లోనే జై భారత రాజ్యాంగం, సామాజిక న్యాయం అంటున్న రాజకీయ పార్టీలు చేతల్లో చూపకపోవడం బాధాకరంజనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలన్న భారత రాజ్యాంగ మూల సత్యాన్ని మరిచిన రాజకీయ పార్టీలువికారాబాద్ జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాలలో కనిపించని బీసీ నాయకత్వంఅన్ని పార్టీలలో పెట్టుబడిదారీ కులాల బానిసత్వంలో బీసీ నాయకత్వంగెలిచినా ఓడిన పార్టీలు మారి పదవులలో ఉంటూ అధికారాన్ని కాపాడుకుంటున్న పెట్టుబడిదారీ సామాజిక వర్గం నేతలుపార్టీలు మారినా, పార్టీ జెండాలే మోస్తూ, గుండుగుత్తగా ఓట్లు వేయిస్తూ అధికారాన్ని పెట్టుబడిదారులకు అప్పగిస్తూ బీసీలను బానిసత్వంలోకి నెట్టేస్తున్న బానిస బీసీ రాజకీయ బానిస నేతలు.ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో రిజర్వుడ్ స్థానంలో గెలిచిన సభ్యులు తప్ప మిగిలిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అందరూ ఒకే ఒక సామాజిక వర్గం అభ్యర్థులే.వికారాబాద్ జిల్లాలో తమ ఓట్లు తాము వేసుకుంటే వార్డు మెంబెర్ నుండి ఎంపీ వరకు అన్ని జనరల్ స్థానాలు గెలిచే సత్తా ఉన్న 60 శాతం జనాభా ఉన్న బీసీలకు అన్ని పార్టీలలో జిల్లాలో కనీసం దక్కని రాజకీయ ప్రాతినిధ్యం.జిల్లాలో వలస వచ్చిన నేతలకే పార్టీలలో అధిక ప్రాధాన్యం పార్టీ పదవులు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులు కట్టబెడుతూ స్థానిక నాయకత్వాన్ని కనీసం పట్టించుకోని ప్రధాన రాజకీయ పార్టీలు.అచ్చంపేట, చేవెళ్ల శాసనసభ నియోజకవర్గాలు ఎస్సీ రిజర్వుడు కావడంతో కొడంగల్ కు వలస వచ్చిన రేవంత్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి.చేవెళ్ల ఎమ్మెల్యే స్థానం రిజర్వుడు కావడంతో దశబ్దాలుగా తాండూరులో కొనసాగుతున్న పట్నం మహేందర్ రెడ్డి గత రెండు శాసనసభ ఎన్నికలలో ఒక ప్రధాన రాజకీయ పార్టీ నుండి తాండూరులో ఎమ్మెల్యేస్థానం బీసీ నేత నిరాకరిస్తే తిరిగి బీసీ నేతలలో ఒకరికి కేటాయిచాల్సింది పోయి గతంలో రోహిత్ రెడ్డికి ప్రస్తుతం జిల్లా డీసీసీబి చైర్మన్గా కొనసాగి పరిగి నుంచి వలస వెళ్లిన మనోహర్ రెడ్డికి కేటాయించడం అనేది రాజకీయ పార్టీల పెట్టుబడి దారి కుల ఆధిపత్య స్వభావానికి నిదర్శనంజిల్లా పరిషత్ చైర్మన్ పదవి కూడా రెండుసార్లు గత ఉమ్మడి రంగారెడ్డి మరియు వికారాబాద్ జిల్లాలో కూడా రెండు పర్యాయములు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికే కేటాయించడం అత్యధిక జనాభా ఉన్న బీసీలను విస్మరించడమే అవుతుంది.జిల్లాలో 22 పిఏసిఎస్ చైర్మన్ లలో 21 మంది ఒకే సామాజిక వర్గానికి చెందినవారు ఉండటం, రాజకీయ పార్టీల కుల ఆధిపత్యం మరియు బీసీల అణచివేతకు నిదర్శనం.గతంలో మండల స్థాయి పదవులలో పరిగిలో ఐదు జడ్పీటిసి లలో ఒక రిజర్వుడు స్థానం పోను మిగిలిన నాలుగు స్థానాలు, ఎంపీపీ లలో ఒక రిజర్వుడు స్థానం పోను నాలుగింటిలో ఒక్కటి మాత్రమే బీసీలకు కేటాయించటం బీసీలపై అణిచివేతకు నిదర్శనం.రాజ్యాధికారానికి రాని జాతులు అంతరించిపోతాయి కావున రాజకీయ పార్టీలు బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలు కనిపించట్లేదు కాబట్టి బీసీలు ఓటు చైతన్యంతో రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని కోరుతున్నాము.

## వరల్డ్ ఇంటర్నేషనల్ డెంగ్యూ డే సందర్భంగా వివిధ కాలనీ సభ్యులతో కలిసి అవగాహన కార్యక్రమం

### డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి




జనం రిపోర్టర్, సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, మే 16:మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో వరల్డ్ ఇంటర్నేషనల్ డెంగ్యూ డే సందర్భంగా ఆరోగ్య శాఖ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో ఎల్బీనగర్ రింగ్ రోడ్డు వద్ద నుండి అవగాహన ర్యాలీ తో పాటు డెంగ్యూ నివారణకు చంద్రపురి కాలనీ కమిటీ హాల్ లో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, ఎంటమాలజీ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ముందుగా డివిజన్ ప్రజలందరికీ అంతర్జాతీయ డెంగ్యూ డే శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, హావనంచి పద్ధతులు పాటించడం ద్వారానే డెంగ్యూ దోమల ఉత్పత్తిని నియంత్రించవచ్చు అని సూచించారు.ప్రజలందరూ ప్రతి శనివారం 'డ్రై డే'గా పాటించి, కూలర్లలో, ప్లాస్టిక్ బాటిల్స్లో, పాత డబ్బాల్లో నిల్వ నీటిని తొలగించాలి. పారిశుద్ధ్యంపై అవగాహన పెంచుకుంటేనే మనం డెంగ్యూ వంటి వ్యాధులను నియంత్రించగలం అని తెలిపారు.వివిధ కాలనీ వాసులు ప్రత్యక్ష చర్చల ద్వారా డెంగ్యూ నివారణపై అవగాహన కల్పించారు. డెంగ్యూ అనేది ఒక తీవ్రమైన వైరల్ వ్యాధి. ఇది ప్రధానంగా 'ఏడిస్ ఈజిప్టీ' అనే దోమ ద్వారా వ్యాపిస్తుంది. ఈ దోమలు ఎక్కువగా మన ఇళ్లలో నిల్వ నీటి ప్రాంతాల్లో వృద్ధి చెందుతాయి. అందుకే మన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అవగాహన తెలిపారు.మన నగరాన్ని డెంగ్యూ రహితంగా మార్చడం మనందరి బాధ్యత. తరపున నుండి ప్రతిరోజు వివిధ కాలనీలో మేము మబ్బు ప్రదేశాల్లో స్ప్రేలు చేస్తున్నాం. కానీ ప్రజల సహకారం లేకుండా దీన్ని పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదు కాబట్టి, ప్రతి ఒక్కరూ హావనంచి పద్ధతులు పాటించాలి, వారి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అని అందువలన దోమల నివారణతో పాటు డెంగ్యూ వ్యాధిని అరికట్టగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎంటమాలజీ అధికారులు మాధవ్ రెడ్డి,రవీంద్రనాథ్ రెడ్డి, ఎంటమాలజీ సిబ్బంది మరయు చంద్రపురి కాలనీ, సూర్యోదయం నగర్ కాలనీ,సరస్వతి నగర్ కాలనీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, సోమిరెడ్డి,వేమారెడ్డి మరయు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచండి డెంగ్యూ వ్యాధిని నిర్మూలించండి




ఏలేశ్వరం, మే 16, ( జనం రిపోర్టర్ ):ఏలేశ్వరం. యు పి హెచ్ సి : జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భం గా కృష్ణాలయం వీధి యు పి హెచ్ సి ప్రధాన వైద్యురాలు డిఆర్. ఎం.సౌభాగ్య సరోజ పిలుపు నిచ్చారు .జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ ఆనంద్ హెల్త్ సూపర్వైజర్ ఎస్.విజయ లక్ష్మి పర్యవేక్షణ లో కె. మణికుమార్ ఫార్మసీ , స్టాఫ్ నర్స్ వి.సూర్య కాంతం, డీఈవో సాయి దర్శన్, ఎల్ టి జ్యోతి సిబ్బంది తో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డి ఆర్ సౌభాగ్య సరోజ మాటలాడుతూ ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, బ్రీడింగ్ సోర్సెస్ ని గుర్తించి దోమలు అభివృద్ధి చెందకుండా చూడాలని ,నీళ్ళ తొట్టెలు,కుండీలు లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఫ్రైడే డ్రై డే గా పాటించాలని ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వలు లేకుండా.ఎప్పటి కప్పుడు వాటిని తొలగించాలని వారు కోరారు.ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ ఆనంద్ మాట్లాడుతూ డెంగ్యూ అనేది వైరల్ ఫీవర్ అని,ఇది ఎడిస్ అనే దోమకాటువల్ల వ్యాపిస్తుంది ఈ దోమ పగటి పూట కుడుతుందని చెప్పారు.ఇది ఒక్కొక్కసారి ప్లేట్ లెట్స్ పడిపోయి పేషెంట్ ప్రమాదానికి గురి అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. కాబట్టి దోమ వృద్ధి చెందకుండా జనాలలో అవేర్నెస్ కల్పించాలని కోరారు.జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా మూడు పద్ధతులు పాటించండిపరిశీలించండి. శుభ్రం చేయండి.మూతలు పెట్టండి.అనే నినాదం తో పిలుపు నిస్తూ ర్యాలీ చేశారు ఈ కార్యక్రమములో ఏఎన్ఎం లు ఆశా లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు స్వర్ణ ఆంధ్రబిస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం..



పొన్నూరు మే 16 .జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పురపాలక సంఘంలో నేడు శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్రబి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా" బీట్ ద హార్ట్"ఎండ తీవ్రతలను ఎదుర్కోవటం అనే థీమ్ తో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణం పరిధిలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి మానవతా సేవా సంస్థ పొన్నూరు వారి సౌజన్యంతో గుంటూరు బస్టాండ్ వద్ద ఆర్యవైశ్య సంఘం అన్ని వర్తక సంఘాల ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు పట్టణ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు. ప్రభుత్వ సూచించిన మేరకు ఎండ తీవ్రత దృష్ట్యా వయసు పైబడిన వారు బయటకు రావద్దని కమిషనర్ రమేష్ బాబు కోరారు.

## ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో

### ఉగ్రవాద కార్యకలాపాల నిరోధానికి ఆక్టోపస్ బలగాల మాక్ డ్రిల్




గుంటూరు ( జనం రిపోర్టర్ ) : ఈరోజు(16.05.2025) అర్ధరాత్రి సుమారు 01:30 గంటల సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐజీ(ఆపరేషన్స్) శ్రీ శ్రీకాంత్ ఐపిఎస్ ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపిఎస్ పర్యవేక్షణలో, తుళ్లూరు డిఎస్పీ మురళి కృష్ణ మరియు ఆక్టోపస్ డిఎస్పీ శ్రీ తిరుపతయ్య సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా, తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెలగపూడి గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నందు ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా ఉగ్రవాద కార్యకలాపాల నిరోధానికి పటిష్టమైన ప్రణాళికలు రూపొందించి, వాటిని అమలుపరిచే దిశగా మాక్ డ్రిల్( నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఆక్టోపస్బలగాలుఆక్టోపస్ అనగా ఉగ్రవాద కార్యకలాపాల నిరోధక ఈ ప్రత్యేక విభాగం ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖలో ఒక ప్రత్యేక విషయం విభాగం. ప్రజా రక్షణలో సాయుధులైన ఆక్టోపస్ బలగాలు ఉగ్రవాద కార్యకలాపాల నిరోధానికి ప్రత్యేక దృష్టి సారించి, ఉగ్రవాదుల మరియు సంఘవిద్రోహ శక్తుల ప్రయత్నాలను తిప్పి కొట్టడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటారు. పౌరులు, వీవీఐపీ మరియు వీఐపీలు, ఆయా సంస్థలు, వివిధ కార్యాలయాల భద్రతకు ముప్పువాటిల్లకుండా ఉగ్రవాదులను/ సంఘవిద్రోహ శక్తులను అణచివేయడంలో ఈ ఆక్టోపస్ బలగాల వారు ఎంతో నైపుణ్యంతో వ్యవహరిస్తారు. ఆయా విపత్కర పరిస్థితుల్లో ఉగ్రవాద మరియు సంఘ విద్రోహ శక్తుల కార్యకలాపాల అణచివేత కొరకు తమను తాము సంసిద్ధంగా ఉంచుకోవడం కోసం, వారి అణచివేతలో ఎదురయ్యే సవాళ్లను ముందస్తుగా తెలుసుకోవడం కోసం, వారి సామర్థ్యాన్ని, సమాచార మార్పిడిని మెరుగుపరుచుకోవడం కోసం తరుచుగా ఈ మాక్ డ్రిల్( నిర్వహిస్తూ ఉంటారు.దీనిలో భాగంగా వెలగపూడి సచివాలయంలో మాక్ డ్రిల్ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు డిఎస్పీ మురళి కృష్ణ ఆక్టోపస్ డిఎస్పి తిరుపతి తుళ్లూరు సీఐ శ్రీనివాసరావు అంజయ్య ట్రాఫిక్ సీఐ కోటేశ్వర రావు ఆర్ఐలు నాగేశ్వర్ లక్ష్మణ్ వెంకటేశ్వర్ రావు , 40 మంది ఆక్టోపస్ బలగాలు, బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్ అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలు నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతి జైన్ అన్నారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూఇంటర్ పరీక్షల అధ్యక్షతన నిర్వహించిన ఇంటర్ పరీక్షల జిల్లా సమన్వయ సమావేశం లో ఆయన మాట్లాడుతూ అడ్వాన్స్డ్ సప్లీమెంటరీ పరీక్షలు రెండు సెషన్ల లో నిర్వహిస్తున్నందున దానికనుగుణంగా ఆర్టీసీ రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం లో మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షలు 2 సెషన్ల లో నిర్వహిస్తున్నందున అంతరాయం లేకుండా విద్యుత్తు అందించాలన్నారుపోస్టల్ డిపార్ట్మెంట్ పార్సెల్స్ కోసం తగిన ఏర్పాట్లు




చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని అన్నారు. పరీక్షలకు అవసరమైన ఇన్విజిలేటర్ల ను జిల్లా విద్యాధికారి కేటాయించడం జరుగుతుందని అన్నారు. పరీక్షలు ఈ నెల 22 నుండి 28 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు అదేవిధంగా ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు నిర్వహిస్తామని అన్నారు. జిల్లా లోని 10 పోలీస్ స్టేషన్ల పరిధి లో 20 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం జనరల్ లో 5217, ఒకేషనల్ లో 457 ద్వితీయ సంవత్సరం జనరల్ లో 2071, ఒకేషనల్ లో 314 విద్యార్థులు హాజరువుతున్నారని అన్నారు. ఈ సమావేశం లో అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ , జిల్లా మెడికల్ ఆఫీసర్ వెంకట రవణ ఆర్ టీ సీ డిపో మేనేజర్ అరుణ వివిధ శాఖల అధికారులు జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్ నాయక్ జిల్లా పరీక్షల సమన్వయ కమిటీ సభ్యులు నర్సింహా రెడ్డి, సత్తయ్య, ప్రిన్సిపాల్ సురేశ్వర స్వామి ఎస్ . ఈ . ట్రాన్స్కో రవి ప్రసాద్, పాల్గొన్నారు.

## : రోడ్డుకు అడ్డంగా విరిగిపడిన భారీ వృక్షం.





పొన్నూరు మే 16. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణం లోని నిడుబ్రోలు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద శుక్రవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి పెద్ద చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడింది. సమాచారం మేరకు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును యుద్ధ ప్రాతిపదికన సిబ్బందితో తొలగించి ప్రజలకు, వాహనదారులకు ఆటంకం లేకుండా చర్యలు చేపట్టారు. వాహన చోదకులు, ప్రజలు కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు.

## పెరటిలో ప్రకృతి వ్యవసాయం

### జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎలియాజర్ ఆధ్వర్యంలో

## ప్రకృతి వ్యవసాయ పెరటి తోటలపై శిక్షణ



ఏలేశ్వరం, మే 16, ( జనం రిపోర్టర్):ఏలేశ్వరం మండలంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (డిపిఎం) జె.ఎలియాజర్ ఆధ్వర్యంలో రింగ్స్ లో పెరటి తోట ను పెంచే విధానంపై శిక్షణను ఇచ్చారు. ఇంటి వద్ద ఖాళీ ప్రదేశంలో రింగులు ఏర్పాటు చేసుకొని ఇసుక,



ఘనజీవామృతం, కోకో పిట్, బయోచార్, మట్టి ని ఉపయోగించి శాశ్వత పెరటి తోటను తయారు చేసుకునే విధానంపై రైతులకు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎలియాజర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన పోషకాలు గల ఆహారం లభిస్తుందని, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా తక్కువ ఖర్చుతో ఇంటి వద్దనే రింగ్స్ లో పెరటి తోటలు వేసుకుని నాణ్యమైన పోషకాలు కలిగిన కూరగాయలు, ఆకుకూరలు పొందవచ్చునని అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరలు, కూరగాయలు తినడం వలన రోగాల బారిన పడకుండా మనిషి ఆరోగ్యంగా ఉండవచ్చునని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం చేకూరుతుందని అన్నారు. ఎన్ ఎఫ్ ఏ నాయుడు మాట్లాడుతూ ప్రతి మానవునికి ముఖ్యంగా కావలసింది ఆరోగ్యం. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలను తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. మాస్టర్ ట్రైనర్ (యమ్ టి) మజ్జి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలందరూ ప్రకృతి వ్యవసాయం ద్వారా కావలసిన ఆకుకూరలు, కూరగాయలను పెరటి తోటల ద్వారా ఇంటి వద్దనే పండించుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని, మనతో పాటు మన పిల్లలు, తర్వాత తరాల వారు కూడా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. జిల్లా కోఆర్డినేటర్ గణేష్ మాట్లాడుతూ అన్ని రకాల ఆకుకూరలు, కాయగూరలు కెమికల్స్ వాడకుండా ప్రకృతి వ్యవసాయం ద్వారా సంవత్సరం అంతా ఇంటి వద్దనే ఏ విధంగా పండించు కోవాలనేది రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ అప్పలనాయుడు.జిల్లా కోఆర్డినేటర్ గణేష్.ఎం.టి.మజ్జి నాగేశ్వర రావుయూనిట్ ఇన్చార్జి బి.వి.వి. సత్యనారాయణ. ఎం.యేసు బాబుబురమ్మ , వెంకట లక్ష్మి,రాజా రత్నం,బాలయ్య బి ఎం ఎం టి లు గౌరీ,కృష్ణ అర్జున డిజిటల్ ఎల్2 దేవి,చిన్నబాబు. ఏపీసిఎన్ఎఫ్ మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది. అందరూ హాజరు అవ్వడం జరిగింది.

## అత్యుత్తమ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం...

### జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి బి.వినోద్ కుమార్..

రామగుండం:జనం రిపోర్టర్:రామగుండం మే 16. 2025-26 విద్యా సంవత్సరమునకు షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ వారిచే అత్యుత్తమ జూనియర్ కళాశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి బి.వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 మార్చిలో 10వ. తరగతి పరీక్షలలో 7.0 జిపిఏ/400 మార్కుల కంటే ఎక్కువ మార్కులు వచ్చిన ఎస్సీ,ఎస్టీ, బి.సి,ఇ.బి.సి, మైనార్టీ, డిజేబుల్డ్ గ్రామీణ ప్రాంత విద్యార్థులు మే 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ, ఎయిడెడ్, ఆశ్రమ, ప్రభుత్వవసతి గృహాలు, కెజిబివి పాఠశాలలు, ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, నవోదయ, ఆదర్శ పాఠశాలలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, కేంద్రీయ విద్యాలయాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు అని, అర్హత కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు తప్పనిసరిగా గడిచిన ఏడు సంవత్సరముల స్టడీ సర్టిఫికెట్స్, మీ సేవా నుండి పొందిన కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము, 10వ. తరగతి మెమో, ఆధార్ కార్డు, రేషన్ కార్డులను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని తెలిపారు. అదేవిధంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకము నందు ఉత్తీర్ణులైన విద్యార్థులు సిబియస్ఇ ప్రభుత్వ పాఠశాలల్లో కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాల్లో చదివిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అని, వారి ఎస్.ఎస్.సి., ఇతర వివరాలను కార్యాలయం పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనం లోని జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, పెద్దపల్లి నందు సంప్రదించి ఆన్లైన్లో(ఈ-పాస్ వెబ్సైట్) వారి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ......

### పిల్లల జీవితాలను బాగు చేసే సువర్ణ అవకాశం మనకు లభించింది.....

### -జిల్లా కలెకర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం:జనం రిపోర్టర్:రామగుండం:మే 16. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలురు, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్వహించిన, వేసవి శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షపాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. టీచర్ వృత్తి లో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు. భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. చదువుకునేందుకు సామర్థ్యం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని, సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని అన్నారు.జిల్లాలోని ఉపాధ్యాయులకు మే 13 నుంచి మే 31 వరకు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాల పై గణిత , సోషల్ మండల రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీ లకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని, వేసవి శిక్షణలో నేర్చుకున్న అంశాలను బోధనలో ఉపాధ్యాయులు అమలు చేయాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రధానం.




పొన్నూరు మే 16. జనం రిపోర్టర్:చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రతాప్ కుమార్ రావుల అనే అధ్యాపకుడికి సీఎస్ఈ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "డిటెక్షన్ అండ్ ప్రివెన్షన్ ఆఫ్ వార్మ్హెూల్ అటాక్స్ ఇన్ ఏ వెహికులర్ అడహక్ నెట్వర్క్" అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అడ్వాన్స్డ్ సీఎస్ఈ డిపార్ట్మెంట్కు చెందిన మాజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉప్పలపాటి శ్రీలక్ష్మి గైడ్గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా 4 స్కోపస్ పేపర్లు పబ్లిష్ చేశారని వెల్లడించారు. పీహెచ్డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రతాప్ కుమార్ రావులను వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## నేడు స్వర్ణ ఆంధ్రబిస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం..



పొన్నూరు మే 16 .జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పురపాలక సంఘంలో నేడు శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్రబి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా" బీట్ ద హీట్"ఎండ తీవ్రతలను ఎదుర్కోవటం అనే థీమ్ తో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణం పరిధిలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి మానవతా సేవా సంస్థ పొన్నూరు వారి సౌజన్యంతో గుంటూరు బస్టాండ్ వద్ద ఆర్యవైశ్య సంఘం అన్ని వర్తక సంఘాల ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు పట్టణ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు. ప్రభుత్వ సూచించిన మేరకు ఎండ తీవ్రత దృష్ట్యా వయసు పైబడిన వారు బయటకు రావద్దని కమిషనర్ రమేష్ బాబు కోరారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



# దళితుల స్థలం ఆక్రమించుకోవడం అన్యాయం



నార్పల (జనం రిపోర్టర్) :అన్యాయంగా ఆక్రమించుకున్న దళితుల స్థలాన్ని వెంటనే వదిలి పెట్టాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. శనివారం నార్పల మండల కేంద్రంలోని కూతలేరు వంక సమీపంలో దళితులు 40 ఏళ్లుగా ఉంటున్న నివాస స్థలంను ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని బాధితులతో కలిసి నిరసన చేపట్టారు. 40 ఏళ్ల తరబడి దళిత బాలయ్య గుడిసె ఏర్పరచుకొని కట్టెల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నారని అటువంటి వారి స్థలాన్ని ఆక్రమించుకోవడం అన్యాయమని సాకే హరి తెలిపారు. ఆ స్థలానికి సంబంధించిన ఇంటి పన్ను కూడా కట్టే వారని దళిత పెద్ద నాగప్పకు నలుగురు కుమారులుండగా దళిత బాలయ్యనే ఎక్కువ కాలం నివాసం ఉండే వారని, బాలయ్య అనారోగ్యానికి గురైతే అదే ప్రాంతానికి చెందిన వారు బాడుగ పేరుతో స్థలాన్ని తీసుకొని ఎవరికి తెలియకుండా కరెంట్ మీటర్ ని ఏర్పరచుకొని ఏకంగా స్థలాన్ని ఆక్రమణ చేసి రేకుల షెడ్డుని కట్టడానికి ప్రయత్నించగా, స్థలం మాదని అడ్డు చెప్పిన వినకుండా దౌర్జన్యంగా నిర్మాణం చేపట్టడం సరికాదన్నారు. దళితులు తమకు అన్యాయం జరిగిందని రెవెన్యూ, పోలీస్ అధికారులు చుట్టూ న్యాయం కోసం తిరుగుతుంటే కబ్జాదారులేమో ఆగమేఘాలపై షెడ్డు నిర్మించడం తగదన్నారు. పేదలైన దళితులకు తమ స్థలాన్ని దక్కేలా అధికారులు నాయకులు చొరవ చూపాలని లేదంటే ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రంగాపురం పుల్లప్ప,గడ్డం నాగేపల్లి హనుమంతు, మీనుగ రామాంజనేయులు, జేఏసీ నాయకులు మధ్యాహ్నం రాము, శ్రీరాములు, మిద్దె శివయ్య, బాలయ్య కుటుంబ సభ్యులు దళితులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా మితిమీరిన ఆక్రమణలు మండల కేంద్రంలో అక్రమ కట్టడాలు, ఆక్రమణలు పెచ్చు మీరిపోయాయని, వీటిని అడ్డుకునే అధికారులు కానీ, రాజకీయ నాయకులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ లేరని, పైగా ఆక్రమణదారులకు కొందరు రాజకీయ నాయకులు, అధికారులు, స్థానిక నాయకుల అండదండలు మెండుగా ఉండటమే కాకుండా వీరి ఒత్తిళ్లతో నిజాయితీగా పనిచేసే అధికారుల సైతం బదిలీలపై వెళుతున్నారనేది బహిరంగ రహస్యమనీ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా



నార్పల(జనం రిపోర్టర్) :సిద్ధిరాచర్లలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన కార్యక్రమన్ని ఏర్పాటుచేసిన సర్పంచ్ సాకే రామాంజనేయులు నార్పల మండలం సిద్ధరాచర్ల గ్రామము నందు సర్పంచ్ సాకే రామాంజనేయులు ఆధ్వర్యంలో అంతర్జాతీయ డెంగ్యూ వ్యాధి దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి అనునది ఒక ఏడిస్అను దోమ కుట్టడం ద్వారా వస్తుంది. ఇది డెంగ్యూ వైరస్ ద్వారా వ్యాపిస్తుంది, ఇది ఒక మనిషి నుండి మరొకరికి సోకుతుంది.ఏడిస్ ఈజిప్టి మరియు ఏడిస్ ఆల్బోపిక్టస్ దోమలు డెంగ్యూ వైరస్ను ఒక మనిషి నుండి మరొకరికి వ్యాప్తి చేస్తాయి. కావున ప్రతి ఒక్కరు ఇళ్ల దగ్గర మురికి నీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాలని అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వ్యక్తిగత సోకు పిట్లను మంజూరు చేయించడం జరిగినది ఈ గుంతలను ప్రతి ఒక్కరు ఇల్లు దగ్గర ఉపయోగించు కోనీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు వైద్య సిబ్బంది మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి లక్షణాలనుతీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాకే కుల్లాయప్ప ఏఎన్ఎం ఫరీదా భాను ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహేష్ నాయుడు మహిళా పోలీస్ భాగ్య సాకే శివయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# చిగురుమామిడిలో అట్టహాసంగా చిరుతల రామాయణం ప్రారంభం..

**సీతారాముల వారి కల్యాణానికి పట్టు వస్త్రాలను అందజేసిన మాజీకార్పొరేటర్ గుర్రం మురళి గౌడ్..**

**30వేల విలువచేసే సామాగ్రిని అందజేసిన మురళి గౌడ్ కు కళాకారుల కృతజ్ఞతలు..**



చిగురుమామిడి( జనం రిపోర్టర్ ):మానవ సంబంధాలను గుర్తు చేసేదే చిరుతల రామాయణమని,కళనే నమ్ముకొని జీవిస్తున్న కళాకారులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని హైదరాబాద్ మాజీ కార్పొరేటర్ గుర్రం మురళి గౌడ్ కోరారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాత్మగాంధీ చౌరస్తాలో చిరుతల రామాయణాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి అతిథులు అట్టహాసంగా ప్రారంభించారు.ఈ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమానికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మాజీఎంపీపీ కొత్త వినీత



శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పీటిసి గీకురు రవీందర్,బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్ల కొమురయ్య, కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు అన్నాడి మల్లికార్జున్ రెడ్డి,మాజీ జెడ్పీటిసి అందే స్వామిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి చిరుతల రామాయణాన్ని ప్రారంభించారు.ఈ చిరుతల రామాయణంలో సీతారాముల వారి కళ్యాణ మహోత్సవానికి మాజీ కార్పొరేటర్ మురళి గౌడ్ కుటుంబ సభ్యులు పట్టవస్త్రాలను డప్పు చప్పుల్లతో వారి ఇంటి నుండి తీసుకువచ్చారు.30వేల రూపాయల విలువచేసే సామాగ్రిని మురళి గౌడ్ కళాకారులకు అందజేశారు.అనంతరం పలువురు మాట్లాడుతూ రామాయణం మనుషుల సంబంధాలను పూర్తిగా వివరిస్తాయని,ఈ 3రోజుల చిరుతల రామాయణంలో ప్రతి ఒక్కరు కొన్ని సందర్భాల్లో ఏడుస్తూ,నవ్వుతూ ఉంటారని గుర్తు చేశారు.సీతాదేవి స్త్రీలకు ఆదర్శమని,మానవజాతికే అన్నదమ్ములంటే రామలక్ష్మణులు ఆదర్శమన్నారు.రామలక్ష్మణులు తండ్రి మాటలు జవదాటలేదని ప్రజలకు వివరించారు.నిత్యం టీవీలు,ఫోన్లతో కుస్తీ పడుతూ ఇబ్బందులు పడుతున్న నేటి రోజుల్లో చిరుతల రామాయణం లాంటి కథలు ప్రదర్శించడం అభినందనీయమని కళాకారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి,కళాకారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సంపత్,రాష్ట్ర కార్యదర్శి పెనుకుల తిరుపతి,మాజీసర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్,చిట్టుమల్ల రవీందర్, చెరుకు సంజీవ్,పోటు మల్లారెడ్డి, పూల లచ్చిరెడ్డి,న్యాయవాది బెజ్జంకి రాంబాబు,రాకం అనిల్, చందబోయిన సంపత్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్...

**ఆలయ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానన్న మంత్రి...**

**ఆలయం వద్ద ఫంక్షన్ హాల్ నిర్మాణం,గుట్టపైకి ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మంత్రికి వినతి.. ఆలయం వద్ద మంత్రికి ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు... రథోత్సవాన్ని లాగి భక్తుల్లో జోష్ నింపిన మంత్రి..**



చిగురుమామిడి( జనం రిపోర్టర్ ):కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామంలో శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలునిర్వహించారు.అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొని గ్రామస్థులతో కలిసి మంత్రి రథాన్ని లాగి భక్తుల్లో జోష్ నింపారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సుందరగిరి కోరమీసాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకమైన బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు.దేవాలయానికి కమిటీ హాల్



నిర్మాణం,కొండపైకి ఘాట్ రోడ్ నిర్మాణం,ఫంక్షన్ హాల్ నిర్మాణం ఏర్పాటు చేయాలని మంత్రికి విన్నవించారు.వర్షం వచ్చినప్పుడు దేవాలయంలోకి వరద నీరు వస్తుందని నిధులు మంజూరు చేసి సమస్యను పరిష్కరించాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వం దేవాలయాలకు సంబంధించి నిత్య పూజలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నమని,కాళేశ్వరం సరస్వతి పుష్కరాలుప్రారంభమైనట్లు మంత్రి తెలిపారు.ప్రజలంతా పుష్కరాల్లో పాల్గొనాలని అన్ని ఏర్పాట్లు చేశామని భక్తులకు చెప్పారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉందని,పుష్కరాల్లో పాల్గొని విజయవంతం చేయలన్నారు.సరస్వతి పుష్కరాలు మన ఉమ్మడి జిల్లాలో ఉన్నాయని,కాళేశ్వరం వద్ద ప్రాణహిత గోదావరి,సరస్వతి కలిసే త్రివేణి సంగమం వద్ద ముఖ్యమంత్రితో కలిసి పుష్కర స్నానం ఆచరించడం జరిగిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సమృద్ధి వర్షాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ స్వామివారిని కోరుకుంటున్నట్లు మంత్రి చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,ప్రజా పాలన ప్రభుత్వంలో అన్ని కార్యక్రమాలు సజావుగా జరిగేలా దేవుడి ఆశీర్వాదం ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు మంత్రి వివరించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సిద్దిపేట గ్రంధాల సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చోల్లేటి శంకరయ్య,ఆలయ ఈవో కొండపర్తి రాజ్ కుమార్,ఆలయ అర్చకులు శేషం నరసింహచార్యులు,శేషం నవీన్ చార్యులు,ఆలయ కార్యనిర్వహణ అధికారి బూట్ల కవిత శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తాగటానికి నీళ్లు ఇవ్వండి. మహా ప్రభూ



రేపల్లె (జనం రిపోర్టర్) :తాంగటానికి మంచి నీళ్లు ఇవ్వండి..అంటూ రేపల్లె పట్టణంలో ఎన్టీఆర్ నగర్ (జగన్ కాలనీలో) ఖాళీ బిందెలతో మహిళలు నిరసన... కలెక్టర్ గారు మంచనీళ్లు ఇప్పించడిలి..... ఎన్టీఆర్ నగర్ (జగన్ కాలనీ) అభివృద్ధి కమిటీగా మంచినీళ్ల కోసం ఖాళీ బిందెలతో కలెక్టర్ గారినీ వేడుకోవడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమంలో ...సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సీహెచ్.మణిలాల్ మాట్లాడుతూలి వెయ్యి మంది కొత్తగా ఇళ్ళు నిర్మించుకుని నివాసం ఉంటున్న రేపల్లె జగన్ కాలనీలో బోర్లు పాడైపోవడంతో మరియు వేసవిలో మంచినీళ్లు లేకపోవడంతో మున్సిపల్ అధికారులకు ఈ నెల రోజుల వ్యవధిలో పలు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ పట్టించుకోవటం లేదని రేపల్లె మునిసిపల్ విభాగంలో వాటర్ సెక్షన్ బాధ్యత చూసే అధికారులు నిర్లక్ష్యంగా,చులకనగా మాట్లాడుతున్నారని వాపోతూ ఖాళీ బిందులతో నిరసన తెలిపారు,కనీసం జిల్లా కలెక్టర్ గారైన ఈ నిరసన ద్వారా స్పందించి త్రాగటానికి మంచినీళ్లు అందించాలని,ఇప్పటికే జిల్లాలో నివసిస్తున్న ప్రజలందరికీ వేసవిలో నీళ్ల సమస్య రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ చెప్తున్నప్పటికీ రేపల్లె మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు,మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న రేపల్లె పట్టణంలోని ప్రజలకు మంచినీళ్లు అందించకపోవడం అంటే ప్రభుత్వం ఉన్నట్టా,లేనట్టా కూటమి ప్రభుత్వం నేతలు మాటలు మాత్రం ఘనంగా చెప్తూ ప్రతి వారము మరియు ప్రతి అధికార పార్టీ ఆఫీసులోనూ సమస్యలు చెప్పుకొండంటూ గ్రీవెన్స్ నిర్వహిస్తూ సమస్యల మీద వేడుకుంటున్నప్పటికీ పరిష్కారం చేయకపోవడం దారుణ అని అన్నారు, అధికారులు వెంటనే జగన్ కాలనీలో పాడైన బోర్లను బాగుచేసి తక్షణం మంచినీళ్లు అందించాలని కనీసం ప్రతిరోజు ఉదయం రెండు ట్యాంకర్లు, సాయంత్రం రెండు ట్యాంకర్ల ద్వారా తాగే నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు,వెలగని లైట్లు స్థానంలో కొత్తలైట్లు వేస్తామని చెప్పినప్పటికీ సగం స్తంభాలు లైట్లు వెలగడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు.ఎన్టీఆర్ నగర్ (జగన్ కాలనీ) అభివృద్ధి కమిటీ కన్వీనర్ వీ ధనమ్మ, కమిటీ సభ్యులు మహిళలు, కె.అశ్విరాధాం, కే.నాంచారమ్మ వి.పిచ్చయ్య,గౌసే కే,వీరాంజనేయులు, ఏ.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# కాలేశ్వరం సరస్వతీ పుష్కరాలకు స్థానిక ఎంపీకి ఆహ్వానం అందించకపోవడం సిగ్గుచేటు



వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రారంభమైన సరస్వతి పుష్కరాల ప్రారంభోత్సవానికి స్థానిక %వీూ% గడ్డం వంశి కి ఆహ్వానం ఇవ్వకపోవడం పట్ల మాలల జేఏసీ సంఘాల నాయకులు మాదారి భోజరాజు కర్ణాకర్ మండిపడ్డారు. ఎంపీని అవమానించినట్లుగా తాము భావిస్తున్నామని అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా మాల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూస్థానిక ఎంపీ గడ్డం వంశీ కి జరిగిన అవమానంగా మేము అనుకోవటం లేదని ఇది దళిత జాతికి అవమానంగా భావిస్తున్నామని అన్నారు. దీనికి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబు , దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ,శైలజ రామయ్యర్ ఐఏఎస్ ,ముఖ్య కార్యదర్శి దేవాదాయశాఖ దీనికి బాధ్యత వహించాలని అన్నారు. ఎంపీకి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు .దళిత ఎంపీ అయినందునే గడ్డం వంశీని అవమానించారని, దీనికి సరైన సమాధానం చెప్పకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వనపర్తి జిల్లా జాతీయ మాల నాయక వేదిక జిల్లా అధ్యక్షులు మాదారి భోజరాజు ఉపాధ్యక్షులు మద్దెల కర్ణాకర్, కమిటీ సభ్యులు హెచ్చరించారు.

# నేడు,,,గూగూడులో తలనీలాల వేలం



నార్పల (జనం రిపోర్టర్) : దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు మండల కేంద్ర పరిధిలోని గూగూడు గ్రామంలో కుళ్లాయస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణంలో శనివారం ఉదయం 10 గంటల సమయంలో తలనీలాల వేలంపాట నిర్వహిస్తున్నామని ఆలయ కార్య నిర్వహణాధికారి శోభారాణి శుక్రవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. వేలంపాటులో పాల్గొనేవారు ఒక్కొక్కరు 5 లక్షల రూపాయలు ధరావత్తుగా చెల్లించడంతో పాటు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావలని తెలిపారు. వేలంపాటు ముగిసిన వెంటనే వేలం పాట దక్కించుకున్న వారు పూర్తి ధరావత్తు మొత్తాన్ని చెల్లించాలని, అలా చెల్లించని యెడల వారిని ఈ హక్కును నుండి రద్దు పరచి వారి తర్వాత వేలం పాటు పాడిన వారికి ప్రాధాన్యత ఉంటుందని, ఒకవేళ వారు కూడా చెల్లించని పక్షాన డిపాజిట్ మొత్తాన్ని కార్యాలయం వారి జమ చేసుకుంటారని పేర్కొన్నారు. ఒకవేళ వేలం పాటు సక్రమంగా జరగకుండా సరైనటువంటి ఆదాయం రాకుండా రద్దు చేసే హక్కు కార్యనిర్వహణ అధికారికి వుంటుందని తెలిపారు. స్వామి వారి జరుగు వేలంపాట మహాసభలో ప్రతి ఒక్కరు సహకరించాలని కార్యనిర్వహణాధికారి తెలిపారు.

# జిల్లాలో ఇప్పటివరకు 25 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా మున్సిపల్ పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి వరి కొనుగోలు, సన్న బియ్యం పంపిణీపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల కమిషనర్ డి.ఎస్. చౌహన్ లతో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వరి ధాన్యం కొనుగోలు, కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వికారాబాద్ జిల్లాలో వరి ధాన్య సేకరణపై మంత్రి ఆరా తీయగా.... జిల్లాలో 128 వరి కొనుగోలు కేంద్రాల్లో వరి కొనుగోలు




ప్రక్రియను మొదలు పెట్టామని, ఇప్పటికీ 25 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వివరించారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాలతో పాటు కావలసిన తాడిపత్రిలు, సంచులు, తేమ యంత్రాలను ఏర్పాటు చేశామని మంత్రికి తెలిపారు. వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన రైతులకు నిర్దిష్టమైన సమయంలో వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిఆర్డిఓ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# కిషోర్ బాలికలు ఐరన్ లోపం లేకుండా జాగ్రత్త వహించాలి



రేపల్లె (జనం రిపోర్టర్) :బాపట్ల జిల్లా మహిళా అభిరుద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో రేపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల రేపల్లె మండలం, నగరం మండలం మరియు రేపల్లె మున్సిపాలిటీ ల నందు ఈ రోజు కిషోరి వికాసం సమ్మర్ కాంపెయిన్ ను అన్ని గ్రామాలలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు వేగంగా పెరిగే కౌమరదశలో వున్న వారికి ఐరన్ లోపం తో కలిగే అనిమియా అతి సాధారణం. శరీరం లో ఆక్సిజన్ రవాణా కు అవసరమైన హిమోగ్లోబిన్ తయారు చేయటానికి శరీరం లో తగినంత ఐరన్ లేనప్పుడు అనిమియా సంభావిస్తుంది.లక్షణాలుఅలసట, బలహీనత, పాలిపోయిన చర్మం, మైకము మొదలైనవి.ఐరన్ అధికంగా వుండే ఆహారాలు మాంసము, గ్రుడ్లు, ఆకుకూరలు, సిట్రాస్ పండ్లు.పరిశుభ్రత పాటించి మరియు నులిపురుగులు మందులు తీసుకోవటం ద్వారా రక్తహీనత నివారించవచ్చు అనిఅదే విధంగా సూచించిన విధంగా ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు క్రమం తప్పకుండా తీసుకోవటం చాలా అవసరమని వివరించటం జరిగింది.శుక్రవారం సజ్జవారపాలెం -2 అంగన్వాడీ నందు పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఏం సుచిత్ర మహిళా సంరక్షణ కార్యదర్శి ఎస్ కే జుబేదా అంగన్వాడీ కార్యకర్త శ్రీలత కిషోర బాలికలు తల్లులు పాల్గొన్నారు

# సెల్ ఫోన్ల ద్వారా జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



గుంటూరు (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ సెల్ ఫోన్ల రికవరీ, ఉచితంగా అందజేతతో బాధితులకు అండగా నిలుస్తున్న గుంటూరు జిల్లా పోలీసులు.సాంకేతిక పరిజ్ఞానంతో సెల్ ఫోన్లను రికవరీ చేస్తున్న గుంటూరు జిల్లా ఐటీ కోర్ సీఐ నిస్సార్ బాషా మరియు వారి సాంకేతిక బృందం.ఈరోజు(16.05.2025) సుమారు 60 లక్షల విలువైన 300 సెల్ ఫోన్ల రికవరీ, అందజేతఇప్పటి వరకు సుమారు 5 కోట్ల 80 లక్షల విలువైన 2900 మొబైల్ ఫోన్ల రికవరీ, అందజేత.సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే అవి దుర్వినియోగం కాకుండా 1930 జాతీయ సైబర్ క్రైమ్ సహాయత నంబర్ కి ఫిర్యాదు చేయాలని ఎస్పీ గారి సూచన.ఆర్థిక లావాదేవీలు ఎక్కువగా సెల్ ఫోన్ నుండి చేస్తున్న ఈ రోజుల్లో సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పిలుపు.ఏవైనా అనుమానిత బెదిరింపు కాల్స్ వస్తే దగ్గరలోని పోలీస్ వారి దృష్టికి తీసుకురావాలని సూచన.

# దేవాలయాల్లో దొంగతనాలకు పాల్పడే

# 5 మంది ముద్దాయిల అరెస్ట్.రూ.3,20,000/- విలువైన బంగారు, వెండి ఆభరణాల స్వాధీనం.



గుంటూరు (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ సతీష్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు సౌత్ డిఎస్పి శ్రీమతి బానోదయ ఆధ్వర్యంలో నల్లపాడు శ్రీ వంశీధర్ మరియు సిసిఎస్ సిఐ సుబ్బారావు బృందం నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలకలూరిపేట - జంక్షన్ వద్ద ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగింది. ది.21.03.2025 తేదీన నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధి ఓబులనాయుడుపాలెం గ్రామంలోని శ్రీ సీతారామ భద్రాద్రి స్వామి దేవాలయం తాళాలు పగులగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు వెండి, బంగారపు వస్తువులు మరియు హుండీలోని డబ్బులు దొంగిలించారనీ పోలీస్ వారికి అందిన సమాచారం మేరకు నల్లపాడు సీఐ వంశీధర్ గారు %జతీ.అశీ. 311/2025 ఖ/o 334(1), 305(ఝ) దీచీూ% ఆఫ్ నల్లపాడు పీఎస్ కింద కేసు నమోదు చేసి తన బృందంతో దర్యాప్తు చేపట్టినారు. పలు సాంకేతిక ఆధారాలు, సాంకేతిక పరిజ్ఞానం మరియు సీసీ కెమెరాల పరిశీలనలో %ూ%1) నార్సింగ్.గంగాధర్, %ూ%2)నార్సింగ్.మహేష్, %ూ%3)కారెంపూడి.విజయ్ కుమార్, %ూ%4)పుట్టా.వెంకటేష్ %ూ%5)వేమవరపు. విద్యాసాగర్ అను వారు ఈ దొంగతనానికి పాల్పడినారని కనుగొని వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వారు నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈ ఆలయ దొంగతనంతో పాటు పెదకాకాని పోలీస్ స్టేషన్లో %జతీ.చీశీ. 198/2025 ఖ/o 334 (1), 305(ఝ) దీచీూ% కింద నమోదైన కేసులో అనుమర్లపూడి గ్రామంలోని చమల్లమ్మ తల్లి దేవాలయంలో జరిగిన దొంగతనం మరియు తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్లో %జతీ.చీశీ. 81/2025 ఖ/o 334(1), 305(ు) దీచీూ% కింద నమోదైన కేసులో కాజీపేట గ్రామంలోని శ్రీ లక్ష్మి మైసమ్మ దేవాలయంలో జరిగిన దొంగతనాలను వీరే చేసినారని తెలపడం జరిగింది. ఈ మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలోని దేవాలయాల్లో జరిగిన దొంగతనాలకు సంబంధించి సుమారు రూ.3,20,000/- విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగినది.

నేరం చేయు విధానం వీరు ఎక్కువగా బంగారు, వెండి ఆభరణాలు ఉన్న దేవాలయాలను టార్గెట్ గా చేసుకొని, పగటి పూట రిక్కి చేసి, రాత్రి పూట ఇనుప రాడ్డు సహాయంతో తాళాలు పగులగొట్టి వెండి, బంగారపు వస్తువులు మరియు హుండీ లోని డబ్బులు దొంగిలిస్తారని విచారణలో వెల్లడించడం జరిగింది.ముద్దాయిలు మరియుదొంగతనాల గురించినవివరాలు 1 నార్సింగ్. గంగాధర్ మరియు నార్సింగ్. మహేష్ అను ఇద్దరు అన్నదమ్ములు. వీరు తెలంగాణా రాష్ట్రం, మిర్యాలగూడెం మండలం, గోగువారిగూడెం గ్రామ నివాసులు. వీరు గతంలో చేసిన దొంగతనములకు గాను వీరిని పోలీస్ వారు అరెస్టు చేసి గుంటూరు జిల్లా జైలుకు పంపినారు. అక్కడ వీరికి ప్రస్తుతం గుంటూరు నందు నివాసం ఉండే రేపల్లెకు చెందిన 3. కారంపూడి.విజయ్ కుమార్ అను అతను పరిచయం అయ్యి స్నేహితుడుగా మారినాడు.తదుపరి వారి ముగ్గురిని నరసరావుపేట జిల్లా జైలు కు మార్చినారు. అక్కడ వారికి రేపల్లెలో నివాసం ఉండే 4. పుట్టా.వెంకటేష్ అను అతను మరియు పలనాడు జిల్లా, పెదకూరపాడు మండలం, 75 తాళ్ళూరు గ్రామంలో నివాసం ఉండే 5. వేమవరపు. విద్యాసాగర్ అను వారులు పరిచయం అయ్యి స్నేహితులు అయినారు.ఈక్రమంలో జైలు నుండి విడుదల అయిన తర్వాత, వీరు అందరు కలిసి నేరాలు చేద్దామని నిర్ణయించుకొని, ది:21.03.2025 తేదీన 3 మరియు 5 లు కలిసి ఓబులనాయుడుపాలెం గ్రామంలోని శ్రీ సీతారామ భద్రాద్రి స్వామి దేవాలయం దగ్గర రెక్కీ నిర్వహించి అదేరోజు రాత్రికి అయిదుగురు 1 నుండి 5) కలిసి గుడి తాళాలు పగులగొట్టి వెండి, బంగారపు వస్తువులు మరియు హుండీలోని డబ్బులు దొంగిలించారు.అదే విధంగా ది:13.04.2025 తేదీన 3 మరియు 5లు కలిసి పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలోని అనమర్లపుడి గ్రామంలోని చవల్లమ్మతల్లి దేవాలయం దగ్గర రెక్కీ నిర్వహించి అదే రోజు రాత్రికి అయిదుగురు 5) కలిసి గుడి తాళాలు పగులగొట్టి వెండి, బంగారపు వస్తువులు మరియు హుండీలోని డబ్బులు దొంగిలించారు మరియు ది.02.05.2025 తేదీన 3 మరియు 5 లు కలిసి తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాజీపేట గ్రామంలోని శ్రీలక్ష్మి మైసమ్మ దేవాలయం దగ్గర రెక్కీ నిర్వహించి అదేరోజు రాత్రికి అయిదుగురు (5) కలిసి గుడి తాళాలు పగులగొట్టి వెండి, బంగారపు వస్తువులు మరియు హుండీలోని డబ్బులు దొంగిలించారు. వీరు హుండీ నేరములు కూడా చేస్తారు ముద్దాయిల వివరాలు 1. నర్సింహ. గంగాధర్ మహేష్ సేవరి, 34 సంవత్సరాలు, గోగువారిగూడెం, మిర్యాలగూడ మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం.2 నర్సింహ. మహేష్ స/ఓ భిక్షం, 24 సంవత్సరాలు, గోగువారిగూడెం, మిర్యాలగూడమండల్, నల్గొండ జిల్లా. తెలంగాణ రాష్ట్రం.3. కారెంపూడి. విజయ్ కుమార్ రామారావు, 38 సంవత్సరాలు, రేపల్లె ఇప్పుడు గుంటూరులో ఉన్నారు. .4. పుట్టా.వెంకటేష్ సత్యనారాయణ, 20 సంవత్సరాలు, రేపల్లె.5 వేమవరపు.విద్యాసాగర్ పకీరయ్య, 36 సంవత్సరాలు, %=/శీ% 75 త్యాల్లూరు, పెదకూర పాడు మండలం, పల్నాడు జిల్లా.దేవాలయాలలో దొంగతనాలకు సంబంధించి ముద్దాయిలను తక్కువ సమయంలో పట్టుకోవటంలో కృషి చేసిన నల్లపాడు పోలీస్ స్టేషన్ సీఐ కె.వంశీధర్ మరియు హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, ఇతర సిబ్బంది మరియు సిసిఎస్ సీఐ ఎం.వి.సుబ్బారావు మరియు వారి సిబ్బంది అయిన %ూ×-1435 ా.ా%.రామకృష్ణ, %ూ×%-2136 వి.ప్రసాద్, %ుజ-1389 ఖ%.పీటర్ రాజు, %ుజ%-2903 వి.కృష్ణప్రసాద్, %ూజ%-3513 బి.వెంకటరావు, %ు+%-163 వీరయ్యలను ఎస్పీ అభినందించి, రివార్డులు ప్రకటించినారు. వీరికి దిశా నిర్దేశం చేసిన సౌత్ డిఎస్పి శ్రీమతి భానోదయ ఎస్పీ అభినందించినారు.

## ఘనంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదిన వేడుకలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబు పేట్ (జనం రిపోర్టర్) :చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదిన వేడుకలు చేవెళ్లలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే కాలే యాదయ్య తన కుటుం సభ్యులతో చేవెళ్లలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేశారు. అంతకు ముందు చేవెళ్ళ లోని మహనీయుల విగ్రహాలకు ఎమ్మెల్యే కాలే యాదయ్య పూలమాలలు వేశారు.తన పుట్టిన రోజు సందర్భంగా కేజీఆర్ గార్డెన్లో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.రక్తదానం



చేసిన వారి సంఖ్యబీ -211అనంతరం అభిమానులు గజమాలను వేసి సంబరాలు చేశారు.నాయకులు టపాసులు పేల్చి కేజీఆర్ గార్డెన్ లోని ప్రజాప్రతినిధులు తెచ్చిన కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేశారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ అనీత హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.ఎమ్మెల్యేను వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలోని అధికారులు ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు...

## గాలివానకు విరిగిపడిన ధ్వజస్తంభం

రేపల్లె (జనం రిపోర్టర్) :కాల వర్షం కారణంగా గురువారం రాత్రి నియోజకవర్గంలోనినిజాంపట్నం మండలం అడవులదీవి గ్రామపంచాయతీ పరిధిలోగల శ్రీ భ్రమరాంబా సహిత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయం ముందు ఉన్న ధ్వజస్తంభం నిన్నటి రాత్రి అనగ 15/05/2025 గురువారం రాత్రి వీచిన పెనుగాలులకు విరిగిపోవడం జరిగింది. గురువారం రాత్రి శుక్రవారం తెల్లవారుజామున అకాలంగా గాలులు వర్షం భారీగా కురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు రేపల్లె మండలంలో ఐదు సెంటీమీటర్లు నిజాంపట్నం మండలంలో నాలుగు సెంటీమీటర్లు చెరువుపల్లి మండలంలో మూడున్నర సెంటీమీటర్లు వర్షపాతం నమోదు కావడంతో విద్యుత్తుకు ఆటంకం ఏర్పడి ప్రజలు తీర ఇబ్బందులకు గురయ్యారు.

## గిరిజన ఆదివాసి కుటుంబాలకు

## జెకెసి ట్రస్ట్ ద్వారా ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ




ఎటపాక (జనం రిపోర్టర్) :చింతూరు మండలంలోని పేగ పంచాయతీ లోని కూరలక్ష్మయ్య, కూర ముదిరాజు అనే రెండు ఆదివాసి గిరిజన కుటుంబాలకు ఇంటి నిర్మాణ సామాగ్రిని ఒక్కో ఇంటికి పది సిమెంట్ రేకులు మరియు 10 ఇనుప పైపులను శుక్రవారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ అందజేశారు. ఎంతోకాలంగా సరైన ఇల్లు లేకపోవడంతో పూరి గుడిసెలోనే ఉంటూ ఎండకు వానకు రెండు కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నాయని, కూలి నాలి వ్యవసాయ పనులు చేసుకుని జీవించే గిరిజనులు ఇంటి నిర్మాణానికి ఆర్థిక స్తోమత అడ్డంకిగా మారడంతో జమాల్ ఖాన్ను సంప్రదించి తమకు ఇంటి నిర్మాణానికి సహాయపడవలసిందిగా కోరడమైనది. దానికి స్పందించిన జమాల్ ఖాన్ రెండు కుటుంబాలకు సిమెంటు రేకులు ఇనుప పైపులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రంపచోడవరం నియోజకవర్గ అబ్జర్వర్ చెల్లుబోయిన శ్రీనివాస్ రావు, టీడీపీ మాజీ మండల అధ్యక్షులు ఎం.డి. జహంగీర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు, అనిగి చంద్రయ్య, తుర్రం బాబురావు, ట్రస్ట్ సభ్యులు సయ్యద్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## అందాల భామల పోటీలపై

## ఉన్న శ్రద్ధ తెలంగాణ రైతులపై లేదు




హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : అందాల భామల పోటీలపై తెలంగాణ ప్రభుత్వం ఆడపడుసులతో కళ్ళు కడిగించడం పై ఉన్న శ్రద్ధ తెలంగాణ రైతులమీద విద్యార్థుల భవిష్యత్తులపై లేని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీతంపేట మాజీ ఎంపిటిసి బండారి రజిత చేరాలు అందాల భామల పోటీలపై ఉన్న శ్రద్ధ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యార్థులపై మరియు అన్నదాతలపై మరియు అనాథ ఆశ్రమము లకు ఏమైనా సాయం చేయని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదంటూ సీతంపేట మాజీ ఎంపీటీసీ బండారి రజిత చేరాలు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఓవైపు తెలంగాణ రాష్ట్రంలో ఆదాయం లేదంటూనే అందాల భామల పోటీలపై మరియు వారి యొక్క విందు ఖర్చు కోసం 35 కోట్ల రూపాయలు దుబారా ఖర్చు చేశారని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ 8 వేలకోట్ల రూపాయల బకాయిలు చెల్లించకుండా విద్యార్థులపై కక్ష సాధింపు చర్య సాధిస్తున్నారని విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవాలంటే తక్షణమే విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని రైతుల ను ఆదుకోవాలి మీరిచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సీతంపేట మాజీ ఎంపిటిసి బండారి రజిత చేరాలు ముఖ్య మంత్రి. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు

## ఫలించిన పాత్రికేయుల శ్రమ

## ఎట్టకేలకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు



నార్పల మండల(జనం రిపోర్టర్) : కేంద్రంలో నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో పాటు, వాహనాల వేగాన్ని నియంత్రణ చేయడానికి స్పీడ్ బ్రేకర్లు అవసరమని భావించి పాత్రికేయులు సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించినా కూడా ఏ అధికారి పట్టించుకోకపోవడం గమనార్హం. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ 24 గంటల లోగా స్పీడ్ బ్రేకర్లు వేస్తామని జనవరి 4న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక ప్రారంభానికి వచ్చినప్పుడు మీడియా ముఖంగా వెల్లడించారు. అంతేకాకుండా సర్వసభ్య సమావేశంలో కూడా ఈ విషయాన్ని ఆర్ అండ్ బి అధికారులకు తెలిపినా కూడా ఫలితం మాత్రం శూన్యం. ఇలా కనిపించిన ప్రతి అధికారిని పాత్రికేయులు స్పీడ్ బ్రేకర్ల విషయమై ప్రస్తావిస్తూ చివరికి నార్పల మండల ఇన్చార్జ్ ఎంపీడీవో గా విధులు నిర్వర్తిస్తున్న భాస్కర్ కి విషయం తెలుపగా, వారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి సమస్యను కేవలం మూడు రోజులలోనే నార్పలలో శుక్రవారం స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయించారు. ఈ విషయం పై సత్వరమే స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించినందుకు ఎంపీడీవో భాస్కర్ కి పాత్రికేయులు మరియు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## యదేచ్ఛగా అక్రమ లేవుట్.

## పట్టించుకోని రెవెన్యూ ,మైనింగ్ అధికారులు.

## ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు



నరసాపురం, మే16 (జనం రిపోర్టర్): గ్రామాల్లో అనధికార లేఅవుట్లు పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నాయి. తాజాగా నరసాపురం మండలం రుస్తుంబాదా పంచాయతీ పరిధి మంగలిగొట్టుపాలెం రోడ్డులో ఆర్ఎస్ నంబర్ 221లో రెండు ఎకరాల వ్యవసాయ భూమిని ఎటువంటి నిబంధనలు పాటించకుండా రియల్ వెంచర్ వేశారు .నిబంధనల ప్రకారం వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చేందుకు దస్తావేజు విలువ ఆధారంగా 5 శాతం కన్వర్షన్ ప్రభుత్వానికి చలానా కట్టాల్సి ఉంది. కానీ రెవెన్యూ అధికారులు చేతివాటం ప్రదర్శించడంతో నిబంధనలకు తూట్లు పొడుస్తూ వ్యవసాయేతర భూమిని దర్జాగా అక్రమ లేఅవుట్ వేశారని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. వ్యవసాయ భూమిని లేఅవుట్ గా మట్టితో పూడుస్తున్నా మైనింగ్ అధికారులు వాటి వంక కనీసం చూడటం లేదని పలువురు విమర్శిస్తున్నారు. కన్వర్షన్ కట్టకుండా వ్యవసాయభూమిని వ్యవసాయేతర భూమిగా మార్చిన సమయంలో పెనాల్టీగా 10శాతం కన్వర్షన్ రుసుము ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ నుండి చెల్లించాల్సి ఉంది. కానీ మా భూమిలో కొంత భూమి మాత్రమే కన్వర్షన్ కట్టి చేతులు దులుపుకుంటున్న రియాల్టర్లు. ఇలా అనధికార లేఅవుట్లలో స్థలాలు కొనుగోలు చేసిన చేసిన వారు ఇంటి నిర్మాణాలకు మౌలిక సదుపాయలు లేక పంచాయతీల నుండి భవన నిర్మాణాలకు అనుమతులు రాక, ఇంటి నిర్మాణాలకు బ్యాంకుల నుండి రుణం రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. స్థలం కొనుగోలుదారుడు తెలిసి తెలియక రియల్టర్ల మాటలు నమ్మి కొనుగోలు చేసి ఎంతగానో ఇబ్బందులు పడుతున్నా రెవెన్యూ అధికారులు వెంచర్ ఆరంభ సమయంలోనే కట్టదిట్టం చేయకపోవడం వల్లే ఈసమస్యలు తలెత్తుతున్నాయి.మైనింగ్ అధికారులు పట్టించుకుపోవడంతో ఇలా పుట్టగొడుగుల్లా వెంచర్లు ఏర్పడుతున్నాయని, వాటిని సొంత ఇంటి కల సాకారం కోసం కొనుగోలు చేసిన వారు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయని ఇకనైనా అధికారులు అనధికార లేఅవుట్ల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వేస్ట్ పికర్స్ కు అవగాహన కార్యక్రమం..



పొన్నూరు మే 16 .జనం రిపోర్టర్:రోజూ చెత్త సేకరించి వాటి నుంచి ప్లాస్టిక్ వేరుచేసి విక్రయించడంతో వచ్చే ఆదాయంతో జీవనం సాగిస్తున్న ప్రజలకు మెరుగైన జీవనభృతి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కమీషనర్ యం.రమేష్ బాబు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం నమస్తే ప్రోగ్రాం వేస్ట్ పికర్స్ ప్రొఫైల్ కు అవగాహన సదస్సు జరిగినది.ఈ కార్యక్రమం నందు వేస్ట్ పికర్స్ , హెయిర్ పికర్స్, పాత ఇనుము, ప్లాస్టిక్ డబ్బాలు సేకరణ వారికి నమస్తే ప్రోగ్రామ్ గురించి వివరించారు. వేస్ట్ పికర్స్ కు స్టిక్కర్స్ ఐడి కార్డులు, హెల్త్ కార్డులు, పి పి కిట్స్, వారి పిల్లలకు మొదటి తరగతి నుండి పదవ తరగతి వరకు ఫ్రీ మెట్రిక్ స్కాలర్ షిప్స్ , మొదలగు పథకాల ద్వారా జీవితాలు మార్చుకోవడానికి అవకాశం ఉంటుందని అవగాహన కార్యక్రమం లో వివరించారు. ఈ కార్యక్రమంలో నమస్తే ప్రోగ్రాం స్టేట్ కోఆర్డినేటర్ అనిల్ , డిబిఆర్సి స్టేట్ కోఆర్డినేటర్ హేమలత జిల్లా కోఆర్డినేటర్ నిర్మల , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సాయిరాం , సచివాలయ కార్యదర్శులు శిరీష , గోపి కృష్ణ మరియు కమ్యూనిటీ మెంబెర్స్ పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థ, గుంటూరు

## పర్యావరణ కాలుష్య నియంత్రణ వాల్పోస్టర్ ఆవిష్కరణ



గుంటూరు((జనం రిపోర్టర్) :పర్యావరణ కాలుష్యాన్ని అడ్డుకోవడం ద్వారా, దాని ద్వారా ఏర్పడే వేడి వాతావరణంను తగ్గించుకోవచ్చని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ తెలిపారు. శుక్రవారం ఐటిసి ఫినిష్ సంస్థ వాతావరణ కాలుష్య నియంత్రణపై రూపొందించిన వాల్ పోస్టర్ ని ఐటిసి ఫినిష్ నారయణ, పర్యావరణ విద్య నోడల్ ఆఫీసర్ తిరుపతిరెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్యలలో పర్యావరణ కాలుష్యమన్నారు. పర్యావరణ కాలుష్య నియంత్రణకు ప్రభుత్వాలు, సంస్థలతో పాటుగా ప్రజలు కూడా వ్యక్తిగత భాధ్యతగా పాటించాలన్నారు. నగరంలో వేసవిని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాలు, ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్స్ వద్ద నీడ వచ్చేలా గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతి 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈ శనివారం బీట్ ది హీట్ నినాదం ఇచ్చిందని, అందుకు తగిన విధంగా నగరంలోని వార్డ్ సచివాలయాల వారీగా ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వివిధ స్వచ్ఛంద సంస్థల భాగ స్వామ్యంతో ప్రజలకు వాతావరణ కాలుష్యం, ప్రమాదాలు, నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. ఐటిసి ఫినిష్ ద్వారా ప్రజలకు అవగాహన కల్గించడానికి పోస్టర్స్ అందించడం అభినందనీయమన్నారు.

## జి .జి .హెచ్ లో14 వ వారము మీకోసం మేము




గుంటూరు (జనం రిపోర్టర్) : ప్రభుత్వ సమగ్ర వైద్యశాల గుంటూరు నందు సూపరిడెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ ఎంతో ప్రతిష్టాత్మకంగా మీ కోసం మేము డాక్టర్ పేషెంట్ ఇంటరాక్షన్ కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం ప్రభుత్వ సమగ్ర వైద్యశాల గుంటూరు నందు నిర్వహించడం జరిగింది. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కొరకు బీట్ థ స్ట్రోక్"లి అన్న కార్యక్రమాన్ని నిర్వహించారుదీనిలో భాగంగా ఆసుపత్రిలో ఉన్న రోగుల సహాయకులకు వేసవి కాలం లో ఆహార నియమావళి అనే కార్యక్రమాన్ని సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ రోజు పేద రోగుల కుటుంబాలకు 25 %ెస్ర% ల బియ్యం ను మరియు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.వీటితోపాటు ఆసుపత్రిలో పాటించాల్సిన సాధారణ నియమావళి మరియు సిబ్బందితో సహకరించాలని అందరినీ కోరారు.

## సీతారాంపూర్ శివారులో టాటా ఎసి బైక్ ఢీ..

## ద్విచక్ర వాహనాదారుడికి తీవ్ర గాయాలు...

## 108 అంబులెన్స్ లో తరలింపు..



చిగురుమామిడి( జనం రిపోర్టర్ ): బైకు,టాటా ఏసీ ఎదురు ఎదురుగా ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనదారుడుకి తీవ్ర గాయాలయ్యాయి.విరాల ప్రకారం చెందిన గట్టుదుద్దునపల్లి గ్రామానికి చెందిన శివరాత్రి శ్రీనివాస్ హుస్నాబాద్ మండలం మల్లంపల్లిలో వివాహ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తున్న క్రమంలో చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద కరీంనగర్ నుంచి వస్తున్న టాటా ఏసీ ఎదురెదురుగా బలంగా ఢీ కొన్నాయి.ఈ క్రమంలో సమాచారం అందుకున్న చిగురుమామిడి 108సిబ్బంది హుటాహుటిన నిమిషాల్లో చేరుకొని క్షతగాత్రున్ని పరిశీలించిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోలోజు సదాచారి క్షతగాత్రునికి కాలు,చేయి విరిగిందని గమనించి,రక్తపు గాయాలను అదుపు చేసి, అతనితో ఎవరూ లేనందున వారి బంధువులకు సమాచారం అందించి, పైలట్ సందవేణి శ్రీకాంత్ సహాయంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోలోజు సదాచారిని మండల ప్రజల అభినందిస్తున్నారు.

## పాక్‌కి షాక్ ఇవ్వనున్న భారత్.. సింధు నదులపై కాలువలు, ప్రాజెక్టులకు శ్రీకారం..



**న్యూఢిల్లీ,:** పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ "సింధు జలాల ఒప్పందాన్ని" నిలిపేసింది. 26 మందిని బలి తీసుకున్న ఈ ఉగ్ర ఘటనకు పాకిస్తాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాదులు పాల్పడినట్లు తేలింది. పాకిస్తాన్ దేశంలో 80 శాతం మంది ప్రజలకు ఈ సింధు నది, దాని ఉపనదుల జలాలే జీవనాధారం. ప్రస్తుతం, ఈ ఒప్పందాన్ని నిలిపేయవద్దని పాకిస్తాన్ భారత్‌ని కోరుతోంది. ఇదిలా ఉంటే, భారత్ మాత్రం పాకిస్తాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చినంత కాలం ఈ ఒప్పందం నిలిచే ఉంటుందని స్పష్టం చేసింది. తాజాగా, సింధు నది జలాల విషయంలో భారత్ దాయాదికి మరో షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. అంతర్గత వర్గాల సమాచారం ప్రకారం, సింధు జలాలను సమర్థవంతంగా వాడుకోవాలని భారత్ భావిస్తోంది. పాకిస్తాన్ పంటలకు నీటిని అందించే ప్రధాన నది నుంచి నీటిని మళ్లించే ప్రణాళికల్ని భారత్ పరిశీలిస్తోంది. భారత్ గుండా పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రావిన్సుకు వెళ్లే చీనాబ్ పై ఉన్న రణబీర్ కాలువ పొడవును 120 కి.మీకి రెట్టింపు చేయాలని చూస్తోంది. ఈ ఒప్పందంపై సంతకం చేయడానికి ముందే అంటే, 1960కి ముందే ఈ కాలువ నిర్మించబడింది. భారత్ చీనాబ్ నది నుంచి పరిమిత మొత్తంలో నీటిని తీసుకోవడానికి అనుమతి ఉంది. కాలువ విస్తరణకు సంవత్సరాలు పట్టొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇది సెకన్‌కి 150 క్యూబిక్ మీటర్ల నీటిని మళ్లించడానికి వీలు కల్పిస్తుంది. ప్రస్తుతం ఇది 40 క్యూబిక్ మీటర్లుగా ఉంది. రణబీర్ కాలువ విస్తరించడంపై ప్రభుత్వం చర్చిస్తున్నట్లు ప్రస్తుతానికి నివేదించబడలేదు. కాలువను విస్తరించడంతో పాటు, ఆ దేశానికి కేటాయించిన సింధు, చీనాబ్, జీలం నుంచి నీటిని మెరుగ్గా వాడుకునేందుకు భారత్ సిద్ధమైంది. ఈ నీటిని ఉతగ్తర భారత రాష్ట్రాలతకు తరలించే అవకాశాన్ని భారత్ పరిశీలిస్తోందని రాయిటర్స్ వార్తా సంస్థ చెబుతోంది. కొత్తగా ఈ ఐదు రిజర్వాయర్ ప్రాజెక్టుల్ని భారత్ గుర్తించిందని, వాటిలో నాలుగు చీనాబ్, జీలం నదులపై ఉన్నట్లు తెలిపింది. ఇటీవల, ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రధాని మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని, సింధు జలాల ఒప్పందాన్ని ఉద్దేశిస్తూ, "నీరు, రక్తం కలిసి ప్రవహించలేవు" అని అన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్నంత కాలం ఒప్పందాన్ని భారత్ నిలిపి ఉంచుతుందని ఆయన స్పష్టం చేశారు. అయితే, పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ మాట్లాడుతూ.. ఈ ఒప్పందాన్ని నిలిపేయడం చట్టవిరుద్ధమని వాదిస్తూ, భారత్‌కి లేఖ రాశారు. అయితే, ప్రస్తుతం సింధు నది వ్యవస్థ నుంచి భారత్ గణనీయమైన మొత్తంలో నీటిని నిలిపేయడం లేదా మళ్లించడం కోసం ఆనకట్టలు, కాలువలు, ఇతర మౌలిక సదుపాయాలను నిర్మించడానికి భారతదేశానికి సంవత్సరాలు పడుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, పాకిస్తాన్‌కి వెళ్లే కొద్ది మొత్తాన్ని అడ్డుకున్నా కూడా ఆ దేశంలోని వ్యవసాయం అస్తవ్యస్తం అవుతుందని చెబుతున్నారు.

## వంశీ ఆరోగ్యం అసలు బాగోలేదు: భార్య పంకజశ్రీ




ఏలూరు జిల్లా: తన భర్త ఆరోగ్యం అసలు బాగోలేదని వల్లభనేని వంశీ భార్య పంకజశ్రీ అన్నారు. కిటోన్ శాంపిల్స్ పాజిటివ్‌గా వచ్చాయని తెలిపారు. బరువు కూడా తగ్గిపోయారని.. వంశీ ఆరోగ్యంపై తమకు తీవ్ర ఆందోళనగా ఉందని తెలిపారు. లాయర్ చిరంజీవి మాట్లాడుతూ.. వంశీపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని.. పాత కేసులను తిరగదోడి కావాలనే ఇబ్బందిపెడుతున్నారన్నారు. పిటీ వారెంట్ దాఖలులో నిబంధనలు ఫాలో కాలేదని చిరంజీవి అన్నారు వల్లభనేని వంశీకి నూజివీడు కోర్టు.. 14 రోజుల రిమాండ్‌ను విధించింది. హనుమాన్ జంక్షన్ పోలీసుల పీటీ వారెంట్‌తో వంశీకి రిమాండ్ విధించింది. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై అక్రమ కేసులతో అధికార కూటమి ప్రభుత్వం వేధింపుల పరంపరను కొనసాగిస్తోంది. ఇప్పటికే ఆయనపై పలు అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయటంతో గత 90 రోజులకుపైగా వంశీ విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇప్పటి వరకు ఆయనను అరెస్ట్ చేసిన కేసుల్లో న్యాయస్థానం వరుసగా బెయిల్ మంజూరు చేయటంతో తాజాగా హనుమాన్‌జంక్షన్ పోలీసులు నూజివీడు కోర్టులో గురువారం పీటీ వారంట్ దాఖలు చేశారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో వంశీపై నమోదైన పాత కేసును ఇప్పుడు తెర మీదకు తీసుకువచ్చారు. ఇదిలా ఉంటే వల్లభనేని వంశీ శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు.

## నా వ్యాఖ్యలను వక్రీకరించారు కొండ సురేఖ.. థ్యాంక్స్ చెప్పిన కెటిఆర్



హైదరాబాద్: తెలంగాణ మంత్రి కొండ సురేఖ వివాదంలో చిక్కుకున్నారు. వరంగల్‌లోని కృష్ణ కాలనీ ప్రభుత్వం బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో రూ.5 కోట్ల సిఎస్ఆర్ నిధులతో అరవిందో ఫార్మా ఫౌండేషన్ నిర్మించిన నూతన భవనం శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె డబ్బులు తీసుకోకుండా మంత్రులు ఏ పని చేయరూ అంటు వ్యాఖ్యానించారు. 'మా దగ్గరకు చాలా ఫైల్స్ వస్తుంటాయి. చాలా మంది మంత్రులు డబ్బులు తీసుకొనే ఫైల్స్ క్లియర్ చేస్తుంటారు. కానీ, నేను అలా చేయను. సమాజ సేవే చేస్తుంటాను. నాకు నయా పైస అక్కర్లేదు. స్కూల్ డెవలంప్‌మెంట్ చేయమన్నాను' అని సురేఖ అన్నారు. దీంతో ఇది చాలా వివాదాస్పదమైంది. దీనిపై ఆమె తాజాగా వివరణ ఇచ్చారు. బిఆర్ఎస్‌లో ఉండే మంత్రుల గురించి తాను మాట్లాడానని.. అలా తప్పుడు ప్రచారం చేయడం తప్పు అని ఆమె పేర్కొన్నారు. ఏ పనికైనా అప్పటి మంత్రులు డబ్బులు తీసుకొనే వారని అన్నారు. అయితే కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి కెటిఆర్ థ్యాంక్స్ చెప్పారు. మొత్తానికి కొండ సురేఖ నిజాలు బయట పెట్టారని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కమీషన్ సర్కార్ నడుపుతోందని కెటిఆర్ పేర్కొన్నారు.

## 'ఆపరేషన్ సింధూర్' ద్వారా నయా భారత్ అంటే ఏంటో తెలిసింది



భుజ్: గుజరాత్‌లోని భుజ్ వైమానిక స్థావరాన్ని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత ఆయన తొలిసారిగా అక్కడకు వెళ్లారు. అక్కడ ఆర్మీ, వాయుసేన, బీఎస్ఎఫ్ సిబ్బందితో రాజ్‌నాథ్ ముచ్చటించారు. ఈ పర్యటనలో రాజ్‌నాథ్‌తో పాటు ఎయిర్‌ఫోర్స్ చీఫ్ ఎ.పి. సింగ్ ఉన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో వాయుసేన ప్రధానపాత్ర వహించిందని ఆయన అన్నారు. ఎయిర్‌ఫోర్స్ ఎంతో ధైర్యం పరాక్రమం ప్రదర్శించిందని కొనియాడారు. కేవలం 23 నిమిషాల్లోనే ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశామని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వం ఉగ్రవాదులకు నూతన సందేశం ఇచ్చిందని తెలిపారు. భారత వాయుసేన స్థావరాలను పాక్ డ్రోన్లు ఏమీ చేయలేకపోయాయని.. బ్రహ్మోస్ క్షిపణి సత్తాకు పాక్ తలవంచక తప్పలేదని అన్నారు. "మన అత్యాధునిక ఆయుధాలు అన్‌స్టాపబుల్‌గా దూసుకెళ్లాయి. ఆపరేషన్ సింధూర్‌తో మన సత్తా ప్రపంచమంతా చూసింది. పాకిస్థాన్‌కు ఆర్థికసాయం చేస్తే ఉగ్రవాదులకు చేసినట్లే. పాక్‌కు ఆర్థికసాయంపై ఐఎంఎఫ్ పునరాలోచించుకోవాలి. ఉగ్రవాదులకు పాక్ సాయం చేస్తూ ప్రపంచానికి ముప్పు కలిగిస్తోంది. శాంతికి విఘాతం కలిగిస్తే ఉపేక్షించమని ఆపరేషన్ సింధూర్ ద్వారా నిరూపించాం. పాక్‌లోని ఏ ప్రాంతపైనైనా దాడి చేయగల సామర్థ్యం భారత్‌కు ఉంది. ఆపరేషన్ సింధూర్ ద్వారా 'నయా భారత్' అంటే ఏంటని ప్రపంచానికి తెలిసింది" అని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు.

# 'సుప్రీం'కు న్యాయ మీమాంస



శాసనసభలు ఆమోదించి పంపే బిల్లులపై రాష్ట్రపతి లేదా గవర్నర్లు నిర్దిష్ట కాలవ్యవధిలో నిర్ణ యాన్ని ప్రకటించాలనీ, లేనట్టయితే వాటిని ఆమోదించినట్టుగా భావించవచ్చని గత నెలలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మరోసారి కోర్టు మెట్లెక్కింది. ఈ తీర్పుపై కేంద్రప్రభుత్వం తాజాగా రాష్ట్రపతి ద్వారా సుప్రీం కోర్టు అభిప్రాయాన్ని కోరింది. నిజానికి, ఆ తీర్పు ఇటీవల రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. సాక్షాత్తూ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్ దానిపై విరుచుకు పడ్డారు. 'ఈమధ్య ఒక తీర్పు ఏకంగా రాష్ట్రపతికే ఆదేశాలు జారీచేసింది. జడ్జీలే సూపర్ పార్లమెంటుగా వ్యవహరిస్తు న్నారు. ప్రజాస్వామ్య శక్తులే లక్ష్యంగా దాడి జరుగుతోంది' అంటూ విమర్శించారు. కీలకాంశాలపై రాజ్యాంగ న్యాయస్థానాలు వెలువరించే అసాధారణ తీర్పులు ఒక్కోసారి అసాధారణ పరిణా మాలకు దారి తీస్తాయి. తమ శాసనసభ ఆమోదించి పంపిన బిల్లుల్ని గవర్నర్ ఆర్.ఎన్. రవి ఎటూ తేల్చకుండా దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచుతున్నారని ఆరోపిస్తూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన వ్యాజ్యంలో జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ఇద్దరు న్యాయ మూర్తుల ధర్మాసనం ఈ సంచలన తీర్పు వెలువరించింది. అసెంబ్లీలు ఆమోదించి పంపిన బిల్లులు నెలల తరబడి, ఏళ్ల తరబడి గవర్నర్ల వద్ద పెండింగ్‌లో వుండిపోవటం తమిళనాడు సమస్య మాత్రమే కాదు... విపక్షాల ఏలుబడిలో వున్న కొన్ని ఇతర ప్రభుత్వాల పరిస్థితి సైతం ఇలాగేవుంది. భిన్న సందర్భాల్లో సుప్రీంకోర్టు పలు ఆదేశాలు జారీ చేస్తూనే వచ్చింది. విస్తృత ప్రజా ప్రయోజనాలు ఇమిడివున్న అంశాల్లో వివరణ కోరడానికీ లేదా సందేహ నివృత్తికీ, రాష్ట్రాలమధ్య తలెత్తే వివాదాల్లో అభిప్రాయం కోరడానికీ 'ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్' రూపంలో కేంద్రప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానం ముందు వ్యాజ్యం దాఖలు చేస్తుంది. రాజ్యాంగంలోని 143(1) అధికరణ కింద వున్న ఈ అధికారాన్ని అరుదైన సందర్భాల్లో మాత్రమే కేంద్రం వినియోగించుకుంటుంది. ఈ తీర్పుద్వారా సుప్రీంకోర్టు తన అధికార పరిధిని దాటిందన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఈ నివేదనలో 14 ప్రశ్నలు లేవనెత్తారు. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులు తమ పరిశీలన కొచ్చినప్పుడు రాష్ట్రపతి లేదా గవర్నర్లు ఏం చేయాలో రాజ్యాంగంలోని 200, 201 అధికరణలు నిర్దేశిస్తున్నాయి. వాటిననుసరించి బిల్లుల్ని ఆమోదించే లేదా తోసిపుచ్చే అధికారం వుంటుంది. 200 అధికరణ ప్రకారం బిల్లు గవర్నర్ పరిశీలనకొచ్చినప్పుడు 'సాధ్యమైనంత త్వరగా' దానిపై అభిప్రా యాన్ని ప్రకటించాలంటున్నది. దాన్ని నిరాకరించాక తిరిగి అదే రూపంలో రెండోసారి బిల్లు వచ్చిన ప్పుడు గవర్నర్ తన ఆమోదాన్ని పెండింగ్‌లో వుంచరాదని చెబుతోంది. రెండోసారి వచ్చిన బిల్లును గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపినపక్షంలో ఏం చేయాలో 201 అధికరణ సూచిస్తోంది. ఆమో దానికి లేదా తిరస్కారానికీ అందులో నిర్దిష్టమైన వ్యవధిని సూచించటం లేదన్నది 'ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్' ప్రస్తావిస్తోంది. అలాంటప్పుడు గవర్నర్లయినా, రాష్ట్రపతైనా మూణ్ణెల్లలోగా బిల్లులపై తమ నిర్ణయం ప్రకటించాలని, లేనట్టయితే వాటిని ఆమోదించినట్టే భావించాలని సుప్రీంకోర్టు ధర్మాసనం ఏ ప్రాతిపదికన నిర్ణయిస్తుందని ప్రశ్నిస్తోంది. పైగా ఇలాంటి ఆదేశాలు రాజ్యాంగ ధర్మాసనం ఇవ్వాలి తప్ప ఇద్దరు సభ్యుల ధర్మాసనం ఇవ్వొచ్చునా అనే సందేహాన్నీ వ్యక్తం చేసింది. మన రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగాన్ని ఒక దార్శనిక పత్రంగా రూపొందించారు తప్ప మనల్ని మనం ఎలా పరిపాలించుకోవాలో... దేన్ని ఏవిధంగా ఆచరించాలో సూచించే నిబంధనల పత్రంగా తయారుచేయలేదు. కనుకనే ఆచరణలో ఎదురయ్యే సమస్యల్ని దృష్టిలో వుంచుకుని దానికి భాష్యం చెప్పుకోవటం, సవరించుకోవటం తప్పటం లేదు. మన కార్యనిర్వాహక వ్యవస్థ ఈ 75 ఏళ్ల ప్రస్థానంలో రాజ్యాంగానికి వందకుపైగా సవరణలు తీసుకురావాల్సి వచ్చిందంటేనే ఆసంగతి తెలుస్తోంది. ఇక సర్వోన్నత న్యాయస్థానం భిన్న సందర్భాల్లో వెలువరించిన తీర్పుల ద్వారా వివిధ అధికరణల విస్తృతిని పెంచింది. వీటన్నిటికీ రాజ్యాంగస్ఫూర్తే గీటురాయి. మన దేశంలో పటి ష్ఠమైన సహకార సమాఖ్య వ్యవస్థ ఉండాలని రాజ్యాంగం ఆశించింది. కేంద్ర ప్రతినిధులుగా రాష్ట్రాల్లో గవర్నర్లు ఏం చేయాలో, రాష్ట్రపతి ఎలా వ్యవహరించాలో రాజ్యాంగంలోని అధికరణలు చెబుతున్నాయి. తమ ఆచరణ దేశంలో సహకార సమాఖ్య వ్యవస్థ పరిఢవిల్లాలని చెప్పే రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉంటున్నదో లేదో పరిశీలించుకోవాల్సిన అవసరం గవర్నర్లకుంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయ్యే ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా ఒక చర్యకు ఉపక్రమించినప్పుడు దాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవటం ఏ రకంగా సబబవుతుంది?ఇందువల్ల కేవలం ఒక రాజకీయపక్షం ఆధ్వర్యంలోని ప్రభుత్వాన్ని పనిచేయకుండా నిరోధించటం మాత్రమే కాదు... ప్రజలిచ్చిన రాజకీయ అధికారాన్ని గుర్తించ నిరాకరించటం కూడా! ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా రాజ్యాంగ పరిధిని దాటి, మందబలంతో దేశ భద్రతకు ముప్పు కలిగించే నిర్ణయాలు తీసుకుంటే వాటిని ఆపడాన్ని ఎవరూ ప్రశ్నించరు. కానీ ప్రజాహితం, వారి సంక్షేమం, భద్రత కోరి చేసే బిల్లుల్ని కూడా పెండింగ్‌లో వుంచటం ఏం సబబు? గవర్నర్లు తమవద్దకొచ్చే బిల్లుల్ని అకార ణంగా పెండింగ్‌లో వుంచటం సారాంశంలో రాజకీయ సమస్య. కనీసం దీన్ని గవర్నర్లవరకూ పరి మితం చేసి రాష్ట్రపతి ప్రమేయాన్ని నివారించి వుంటే బాగుండేది. కానీ రాష్ట్రపతి దగ్గర సైతం బిల్లులు పెండింగ్‌లో పడటం వల్ల సమస్య మరింత జటిలమైంది. తాజా నివేదనను పరిశీలించబోయే రాజ్యాంగ ధర్మాసనం ఈ విషయంలో ఏం చెబుతుందో వేచిచూడాలి.

# ట్రోలర్లపై చర్యలేవి?




విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రితో పాటు ఆయన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని జరిగిన ఆన్‌లైన్ దాడులు మన దేశ డిజిటల్ వాతావరణంలో పెరుగుతున్న ప్రమాదకర ధోరణికి నిదర్శనం. స్వాతి చతుర్వేది తన పుస్తకం 'ఐ యామ్ ఏ ట్రోల్' (నేనొక అంతర్జాల పోకిరిని)లో "భారతదేశంలో సోషల్ మీడియా మితవాద ట్రోలర్స్‌తో నిండిపోయింది. వారు ఆన్‌లైన్‌లో మత విద్వేషాన్ని రెచ్చగొడతారు, జర్నలిస్టులను, ప్రతిపక్ష రాజకీయ నాయకులను దుర్భాషలాడతారు, లైంగికంగా వేధిస్తారు.' అని పేర్కొన్నారు. ఈ విషపూరిత సంస్కృతి గతంలో ప్రముఖులను మాత్రమే లక్ష్యంగా చేసుకునేది. ఇప్పుడు వారి కుటుంబ సభ్యులను, అలాగే జాతీయ విషాద ఘటనల్లో బాధితుల కుటుంబాలను కూడా వదిలిపెట్టకపోవడం గమనార్హం. విదేశాంగ కార్యదర్శిగా ఉన్న విక్రమ్ మిస్రి పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్, పాక్‌ల మధ్య కాల్పుల పర్వం ప్రారంభమైనప్పటి నుండి జరిగిన మీడియా సమావేశాల్లో మరో ఇద్దరు సైనికాధికారులతో కలిసి భారత ప్రభుత్వ వాణిని వినిపించేవారు. ఈ క్రమంలో భాగంగానే కాల్పుల విరమణ గురించి ప్రకటనను భారత ప్రభుత్వం తరపున ఆయన చేశారు. దీంతో ట్రోలర్స్ ఆయన్ను, ఆయన కుమార్తెను లక్ష్యంగా చేసుకున్నారు. రాయలేని భాషల్లో సోషల్ మీడియాలో దూషించారు. మిస్రి కుమార్తె వ్యక్తిగత వివరాలు బయటపెట్టడంతోపాటు, ఆమె దేశభక్తిని ప్రశ్నించారు. ఈ దాడితో వారు తమ సోషల్ మీడియా ఖాతాలను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఈ వేధింపులు అధికారుల కుటుంబాలకూ పరిమితం కాదు. ఉగ్రవాద దాడుల బాధిత కుటుంబాలు, ఇతర బాధితుల కుటుంబాలు కూడా ట్రోలింగ్, వేధింపులు, బెదిరింపులకు గురయ్యాయి. పహల్గాం ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన లెఫ్టినెంట్ వినరు నర్వాల్ భార్య హిమాంషి నర్వాల్ కూడా ట్రోల్స్ బారిన పడ్డారు. ఈ సంఘటనలో కాశ్మీరీలను, ముస్లింలను లక్ష్యంగా చేసుకోవద్దని, దాడిచేసిన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరడమే ఆమె చేసిన నేరం! ఉగ్రవాదుల కాల్పుల్లో తండ్రిని కోల్పోయిన ఒక యువతి కాశ్మీర్‌లో తనకు ఇద్దరు సోదరులు లభించారంటూ చేసిన వ్యాఖ్యలు కూడా ట్రోలింగ్‌కు గురయ్యాయి. సమాజం నుండి మద్దతు, సానుభూతి లభించాల్సిన సమయంలో వీరంతా నిందలకు, వేధింపులకు గురికావడం బాధాకరం. గాయకుడు సోనూ నిగమ్, బాలీవుడ్ నటుటు భూమి పెడ్నేకర్, ఆలియా భట్ తదితరులు కూడా తదితరులు కూడా ఇటీవల ట్రోలింగ్ బారిన పడ్డారు. అధికార పార్టీకి చెందిన మంత్రులపైనో, నాయకులపైనో సోషల్ మీడియాలో విమర్శలు పెట్టీ పెట్టగానే రకరకాల కేసులతో చెలరేగిపోయే ప్రభుత్వ యంత్రాంగం ఈ అన్ని సందర్భాల్లోనూ మౌనం వహించడం, నామమాత్రంగా కూడా స్పందించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. విదేశాంగశాఖ కార్యదర్శి మిస్రీ కుమార్తె గతంలో రోహింగ్యా శరణార్థుల కోసం పనిచేయడమే మితవాద ట్రోలర్స్ ఆగ్రహానికి కారణమని చెబుతున్నారు. ఈ కారణంగానే అత్యున్నత స్థాయి అధికారైనప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం కూడా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తోందన్న వార్తలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. అత్యున్నత స్థాయి వ్యక్తులకే ఈ పరిస్థితి తప్పనప్పుడు సామాన్యుల సంగతేమిటన్న ప్రశ్నకు జవాబు లభించడం కష్టం. భారత ప్రభుత్వ గణాంకాల ప్రకారమే 2024లో ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 66,854 సైబర్ వేధింపుల కేసులు నమోదయ్యాయి. ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక కేసు నమోదైనట్లు చెబుతున్నారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా ఈ తరహా కేసులు భారీగా పెరిగే అవకాశముందని అంచనా! 'ట్రోలర్స్ యాదృచ్ఛిక వ్యక్తులు కారు. వీరిలో చాలామంది వ్యవస్థీకృత డిజిటల్ ఆర్మీలో భాగంగా ఉంటారు.

వారి ఆన్‌లైన్ దాడులకు ప్రోత్సాహం, కొందరికి బహుమతులు కూడా లభిస్తాయి," అని చతుర్వేది రాశారు. "ట్రోలింగ్ అనేది ఉద్దేశపూర్వకమైన, వ్యవస్థీకృత చర్య. మౌనంగా ఉండేలా చేయడం, బెదిరించడం, వారి మనోధైర్యాన్ని దెబ్బతీయడం' వీరి లక్ష్యమని సుదీర్ఘ పరిశోధన తరువాత ఆమె నిర్ధారించారు. ఈ తరహా వైఖరి పౌర హక్కులకు, ప్రజాస్వామ్యానికి తీవ్ర హాని కలుగ చేస్తుంది. వాటిని రక్షించుకోవడం ప్రజలందరి బాధ్యత. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కఠినచర్యలు తీసుకోవాలి. బాధితులకు, వారి కుటుంబాలకు అండగా నిలవాలి.

# ఆవిష్కరణల కాంతిలో విశ్వమానవ ప్రగతి




తూర్పున ఉదయించే కాంతి రేఖలు మనకు ప్రతీ రోజూ నవశకానికి స్వాగతం పలుకుతుంది. తూర్పు దిక్కున అరుణారుణ కాంతులు మెల్లగా వ్యాపిస్తుంటే, అది కేవలం ప్రకృతి రమణీయమైన దృశ్యం మాత్రమే కాదుబీ మానవజాతి అనంతమైన ప్రగతి పథానికి అది శుభసూచకం. కాంతి కేవలం ఒక భౌతిక దృగ్విషయం మాత్రమే కాదు. ఇది నూతన ఆలోచనలకు, ఊహలకు, సృజనాత్మక ఆవిష్కరణలకు ఊపిరినిచ్చే ఒక అక్షయ శక్తి. కాంతి, ఈ విశ్వంలోని ప్రాథమిక శక్తి, కేవలం మన కంటికి గోచరించే ప్రకాశం కాదు. ఇది శాస్త్ర, సాంకేతిక, వైద్య, వ్యవసాయ, సమాచార, పర్యావరణ రంగాలలో ఊహించని విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతోంది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో, పేదరికం, అసమానత్వం, ఆహార కొరత, వాతావరణ మార్పు వంటి పెను సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కాంతి ఆధారిత సాంకేతికతలు ఒక దిక్సూచిలా, ఒక ఆశాకిరణంలా పని చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం మే 16న జరుపుకునే అంతర్జాతీయ కాంతి దినోత్సవం మన జీవితాల్లో కాంతి ప్రాముఖ్యతను మరింత లోతుగా గుర్తుచేస్తుంది. 2025వ సంవత్సరం థీమ్ అయిన 'కాంతి, ఆవిష్కరణ, సమాజం' అనేది ఈ ప్రాముఖ్యతను మరింతగా విశదీకరిస్తుంది. కాంతి బహుముఖ ప్రజ్ఞను మన ముందుంచుతుంది. ఈ థీమ్ శాస్త్రీయ పరిశోధనల పురోగతి, సాంకేతిక ఆవిష్కరణల విశిష్టత, సమాజ సమగ్ర శ్రేయస్సును పెంపొందించడంలో కాంతి ఆధారిత సాంకేతికతల అనితరసాధ్యమైన పాత్రను నొక్కి చెబుతుంది. విభిన్న నేపథ్యాలు కలిగిన ప్రజలను %-% శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, కళాకారులు, విద్యావేత్తలు, విధాన నిర్ణేతలను కాంతి శాస్త్రం, సాంకేతికత యునెస్కో లక్ష్యాలైన శాంతి, సమానత్వం, విద్యను ఎలా సాధించగలదో తెలిపే విభిన్న కార్యక్రమాలలో క్రియాశీలకంగా పాల్గొనమని స్ఫూర్తినిస్తుంది, ప్రోత్సహిస్తుంది. కేవలం ఒక శతాబ్దం క్రితం ఊహించలేని లేజర్ల ఆవిష్కరణ నుండి నేటి అత్యాధునిక క్వాంటమ్ టెక్నాలజీల వరకు, కాంతి శాస్త్రం మానవ మేధస్సు అద్భుతమైన విజయాలకు, పురోగతికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ క్వాంటమ్ సైన్స్, టెక్నాలజీ సంవత్సరంతో కూడా అనుసంధానించబడి ఉండటం, ఈ అంశం సమకాలీన ప్రాముఖ్యతను మరింతగా చాటుతోంది. నేడు మానవ సమాజం అనేక సంక్లిష్టమైన, అంతర్లీన సవాళ్లను ఎదుర్కొంటోంది. వాతావరణ మార్పుల తీవ్రపరిణామాలు, ఆరోగ్య సంరక్షణలో అంతరాలు అసమానతలు, ప్రపంచవ్యాప్తంగా అందరికీ సమానమైన నాణ్యమైన విద్యను అందించడంలో ఉన్న అవరోధాలు కొన్ని ముఖ్యమైనవి. ఈ క్లిష్టమైన సవాళ్లను సమర్థవంతంగా స్థిరంగా అధిగమించడానికి కాంతి ఆధారిత ఆవిష్కరణలు ఒక శక్తివంతమైన సాధనంగా, ఒక ఆశాజనకమైన మార్గంగా ఆవిర్భవిస్తున్నాయి. శక్తిని మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేయడానికి వినియోగించడానికి నూతన, పర్యావరణ అనుకూల లైటింగ్ టెక్నాలజీలు నిరంతరం అభివృద్ధి చేయబడుతున్నాయి. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం వంటి ప్రాథమిక రంగాలలో కాంతి ఆధారిత సాంకేతికతల అనువర్తనాలు అద్భుతమైన ఫలితాలను ఇస్తున్నాయి. వ్యవసాయ రంగంలో 'అగ్రి-ఫోటోనిక్స్' ద్వారా పంటల దిగుబడిని గణనీయంగా పెంచడం, నీటి వినియోగాన్ని హేతుబద్ధీకరించడం, హానికరమైన తెగుళ్ళను పర్యావరణ అనుకూల పద్ధతుల్లో నియంత్రించడం సాధ్యమవుతోంది. వైద్య రంగంలో, మరింత కచ్చితమైన రోగ నిర్ధారణ, చికిత్సా విధానాలు అందుబాటులోకి వస్తున్నాయి. అత్యాధునిక ఇమేజింగ్ టెక్నిక్‌లు కచ్చితమైన లేజర్ ఆధారిత చికిత్సా విధానాలు వ్యాధులను మరింత ముందుగా మరింత కచ్చితంగా గుర్తించడానికి సమర్థవంతంగా నయం చేయడానికి సహాయపడుతున్నాయి. ఇది రోగుల వేగవంతమైన పునరుద్ధరణకు దోహదం చేస్తోంది. సమాచార సాంకేతిక పరిజ్ఞానంలో, కాంతి వేగంతో అపారమైన సమాచారాన్ని క్షణాల్లో చేరవేసే ఆప్టికల్ ఫైబర్‌లు ప్రపంచాన్ని ఒక గ్లోబల్ విలేజ్‌గా అనుసంధానిస్తున్నాయి. విద్యారంగంలో కాంతి ఆధారిత సాంకేతికతలు బోధనా పద్ధతులను మరింత ఆకర్షణీయంగా, ఇంటరాక్టివ్‌గా తద్వారా మరింత సమర్థవంతంగా మారుస్తున్నాయి. విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరుస్తున్నాయి. ఈ స్ఫూర్తిదాయకమైన అంతర్జాతీయ కాంతి దినోత్సవం సందర్భంగా, కాంతి అపారమైన శక్తిని దాని ఆధారిత సాంకేతికతల విశిష్టమైన ప్రాముఖ్యతను మనమందరం గుర్తెరుగుదాం. ముఖ్యమైన ఆవిష్కరణలు కేవలం ఉన్నత స్థాయి శాస్త్రీయ ప్రయోగశాలలకు లేదా ప్రత్యేక పరిశోధనా సంస్థలకు మాత్రమే పరిమితం కాకూడదు. వాటి విస్తృత ప్రయోజనాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ప్రతి వర్గానికి అందుబాటులోకి రావాలి. విద్య, ఆరోగ్య సంరక్షణ స్థిరమైన అభివృద్ధి వంటి కీలక రంగాలలో కాంతి ఆధారిత ఆవిష్కరణలను విస్తృతంగా ఉపయోగించడం ద్వారా, మనం మరింత సమతా పూర్వకమైన, అభివృద్ధి చెందిన మానవీయ విలువలు కలిగిన సమాజాన్ని నిర్మించగలము. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, కళాకారులు, విద్యావేత్తలు విధాన రూపకర్తలు ఒక ఉమ్మడి లక్ష్యంతో కలిసి పనిచేసి, కాంతిని మరింత సమర్థవంతంగా, సృజనాత్మకంగా ఉపయోగించుకునే మార్గాలను అన్వేషిద్దాం. తద్వారా, మనం ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించగలము. కాంతిని ఆవిష్కరణలకు మార్గదర్శకంగా, సమాజానికి వెలుగు దివ్వెగా నిలుపుదాం. ఈ కాంతి ప్రయాణంలో ప్రతి ఒక్కరి ఆలోచనలు, ప్రయత్నాలు భాగస్వామ్యం అమూల్యమైనవి. కలిసి సాగుదాం, కాంతివంతమైన భవిష్యత్తును నిర్మిద్దాం.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com